మహా సిటీ

# నమస్తే NRI .నెట్

The Global Digital Telugu News Paper for NRI's

ఫిబ్రవరి, 2026 సంపుటి 15 , సంచిక 9

www.namastenri.net

North America - Singapore - Dubai - UAE - UK - Malaysia - Australia.. etc



TRIDASA Rise Where life shines

TRIDASA Brightening lives





www.tridasa.in
TRIDASA®
Brightening lives
Homes that give more,
truly value you.
Artist's Impression combined with Actual Shoot
4 BHK starting from ₹2.24 Cr.
*T&C Apply
In a world where homes are measured by the square foot, Tridasa Rise gives you more space without stretching your budget. And does so with an understanding of people who will live in it. Shaped by Tridasa's timeless values, integrity and commitment to delivering the exceptional, every detail at Tridasa Rise is centred around you. Because a home should not only appreciate in price over time, it should appreciate you, every single day.
Lifestyle Amenities
Business Centre
Creche
Outdoor Deck
Provision for Salon
Mini Theatre
Hobby Zone
Pickleball Court
Badminton Court
Tennis Court
TG RERA No: P02400009596 | GHMC No: 5170/GHMC/SLP/2025-BP
Experience Centre: Plot No. 683/A, Near State Bank of India, Nallagandla-Tellapur Road, Hyderabad, Telangana-500133.
958 1612 333
sales@tridasa.in
Disclaimer: All images used are for illustrative purposes only and do not represent the actual size, features, specifications, fittings, and furnishings. The developer reserves the right to make revisions/alterations, at it's absolute discretion, without any liability whatsoever.

Maha SHIVARATRI

మహా సిటీ

# నమస్తే NRI .నెట్

The Global Digital Telugu News Paper for NRI's

ఫిబ్రవరి, 2026 సంపుటి 15 , సంచిక 9

www.namastenri.net

North America - Singapore - Dubai - UAE - UK - Malaysia - Australia.. etc

HAPPY VALENTINE'S DAY



ప్రధాని మోదీ మలేషియా పర్యటన విజయవంతం 4వ పేజీలో...




ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిలో క్వాంటమ్ వాలీ భవనాల శంకుస్థాపన 8వ పేజీలో...



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని తెలంగాణ రైజింగ్ ప్రతినిధి బృందం దావోస్ పర్యటన విజయవంతం 7వ పేజీలో...



ఘనంగా తాల్ సంక్రాంతి వేడుకలు 11వ పేజీలో...



లాస్ ఏంజిల్స్ తెలుగు అసోసియేషన్ (LATA) సంక్రాంతి మేళ 2026 విజయవంతం 9వ పేజీలో...



వారణాసిపైనే అందరి దృష్టి 17వ పేజీలో...




మాధవి లోకిరెడ్డి నేతృత్వంలో ఉత్తర టెక్సాస్ తెలుగు సంఘం (TANTEX) 2026 నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం 13వ పేజీలో...

# ప్రధాని మోదీ మలేషియా పర్యటన విజయవంతం



ప్రధానమంత్రి నరేంద్రమోదీ మలేషియా పర్యటన విజయవంతమైంది. తన పర్యటనలో భాగంగా ఆయన మలేషియాలో ఉన్న ప్రవాసులు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించారు. తరువాత మలేషియా ప్రధాని అన్వర్ ఇబ్రహీంతో చర్చలు జరిపి భారత్, మలేషియా మధ్య బంధం బలపడేలా చర్యలు చేపట్టారు. ప్రవాసుల సమావేశంలో మోదీ మాట్లాడుతూ, విశ్వసనీయతే భారత్‌కు బలమైన కరెన్సీగా మారిందని, వృద్ధికి నమ్మకమైన వ్యవస్థగా భారత్‌ను ప్రపంచం చూస్తోందని చెప్పారు. బ్రిటన్, యూఏఈ, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్, అమెరికా, ఐరోపా సమాఖ్య (ఈయూ) వంటివాటితో కుదిరిన/ కుదురుతున్న ఒప్పందాల్లో ఇది ప్రతిఫలించిందని చెప్పారు. 'భారత్, మలేసియా ఒకదానికొకటి బాగా తెలుసు. భారతీయ భాషల్లో, మలై భాషలో అనేక ఉమ్మడి మాటలు ఉంటాయి.

**తమిళం అజరామరం.. అది భారత్ కానుక**

"తమిళనాడు నుంచి వచ్చి ఇక్కడ స్థిరపడినవారు వేర్వేరు రంగాల్లో సేవలు అందిస్తున్నారు. 2026లో నా మొదటి విదేశీ పర్యటన మలేసియాలో కావడం మరింత ఆనందంగా ఉంది. ప్రస్తుత ప్రధాని అన్వర్ ఇబ్రహీం ఈ పదవిలోకి రాకముందు నుంచీ మా ఇద్దరి మధ్య స్నేహం ఉంది. తమిళ పాటలన్నా, దిగ్గజ నటుడు ఎంజీ రామచంద్రన్ అన్నా ఆయనకు ఇష్టం. తమిళం అనేది ప్రపంచానికి భారత్ ఇచ్చిన కానుక. తమిళ సాహిత్యం అజరామరం. తమ ప్రతిభతో తమిళులు మానవాళికి సేవలందిస్తున్నారు. ప్రస్తుత ఉపరాష్ట్రపతి సి.పి.రాధాకృష్ణన్, కేంద్రమంత్రులు జైశంకర్, నిర్మలా సీతారామన్, ఎల్.మురుగన్ ఆ రాష్ట్రానికి చెందినవారే. తిరువళ్లువర్ పీఠాన్ని, కొత్త కాన్సులేట్‌ను ఇక్కడ ఏర్పాటు చేస్తాం. ప్రవాస భారతీయుల్లో ఆరో తరం వరకు 'ఓవర్సీస్ సిటిజన్‌షిప్ ఇండియా' (ఓసీఐ) కార్డు జారీ చేయాలనే చరిత్రాత్మక నిర్ణయాన్ని ఇటీవలే తీసుకున్నాం.

గొప్ప మిత్రుడు మోదీ రావడం ఎంతో ఆనందదాయకమని ఇబ్రహీం అన్నారు. వాణిజ్య ఒప్పందాలు కుదరడానికంటే ముందునుంచీ రెండు దేశాల మధ్య బలమైన బంధాలు ఉన్నాయని చెప్పారు. మోదీకి, భారత్‌కు వ్యక్తిగత మిత్రునిగా ఉంటున్నందుకు గర్విస్తున్నానన్నారు. మోదీ, ఇబ్రహీం ఆదివారం వివిధ అంశాలపై చర్చలు జరిపి, ఒప్పందాలు కుదుర్చుకోనున్నారు. వివాదాస్పద మత ప్రబోధకుడు జకీర్ నాయక్ అప్పగింత గురించి భారత బృందం పట్టుబట్టే అవకాశం ఉంది. మసే'టఆ ప్రధాని అన్వర్ ఇబ్రహీంతో 'పుత్రజయ'లో కీలక భేటీ నిర్వహించారు. రక్షణ, భద్రత, ఆర్థిక రంగాల్లో వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని బలోపేతం చేసుకోవడమే లక్ష్యంగా ఈ చర్చలు సాగాయి. ఈ సందర్భంగా ప్రధాని మోదీ అంతర్జాతీయ వేదికపై మరోసారి ఉగ్రవాదానికి వ్యతిరేకంగా తన గళాన్ని వినిపించారు. 'ఉగ్రవాదం విషయంలో మా సందేశం చాలా స్పష్టం.. ఇందులో ద్వంద్వ ప్రమాణాలకు తావులేదు, రాజీ పడే ప్రసక్తే లేదు' అని ఆయన స్పష్టం చేశారు. ఉగ్రవాదంపై పోరులో ఇరు దేశాలు పరస్పరం సమాచారాన్ని పంచుకోవాలని, భద్రతా పరమైన సహకారాన్ని పెంచుకోవాలని అన్నారు.

డిజిటల్, బయోటెక్, ఐటీలో పరస్పర పెట్టుబడులు పెరిగాయని వివరించారు. టూరిజంలో పరస్పర సహకారం కొనసాగుతోందని స్పష్టం చేశారు. ఏఐ, డిజిటల్ టెక్నాలజీల్లో పరస్పర సహకారంపై ఒప్పందం చేసుకున్నామని తెలిపారు. సెమీకండక్టర్లు, ఆరోగ్యం, ఆహార భద్రత రంగాల్లో ఒప్పందాలు జరిగాయని వివరించారు.

భారత్ వెలుపల అత్యధికంగా భారత సంతతి ప్రజలు నివసిస్తున్న రెండో దేశం మలేషియా అని పేర్కొంటూ, ఇరు దేశాల మధ్య ఉన్న ప్రత్యేక అనుబంధాన్ని ఆయన గుర్తు చేశారు. కాగా భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని సెమీకండక్టర్లు, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, డిజిటల్ టెక్నాలజీ రంగాల్లో భాగస్వామ్యాన్ని పెంపొందించుకోవాలని ఇరు దేశాల అధినేతలు నిర్ణయించారు. రక్షణ రంగంలో సహకారాన్ని కేవలం కొనుగోళ్లకే పరిమితం చేయకుండా, సమగ్రంగా మార్చాలని మోదీ పిలుపునిచ్చారు.



# దేశ రాజధాని ఢిల్లీలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు







దేశ రాజధాని ఢిల్లీలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. కర్తవ్య పథ్ లో రాష్ట్రపతి ద్రౌపది ముర్ముహాఉదయం 10.30 గంటలకు జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం సైనిక దళాల కవాతు జరిగింది. అపాచి తో పాటు ప్రచండ తేలికపాటి హెలీకాప్టర్ ల విన్యాసాలు ఆకట్టుకున్నాయి. ఐరోపా సమాఖ్య కు చెందిన సైనిక విభాగం కూడా ప్రదర్శనలల్లో పాల్గొంది. దేశ అభివృద్ధి ప్రస్థానం, సాంస్కృతిక వైవిధ్యం, సైనిక బలం, ఆపరేషన్ సింధూర్ లో వాడిన ప్రధాన ఆయుధాలు వంటివి ప్రధాన ఆకర్షణగా నిలిచాయి. ఈ వేడుకలకు యూరోపియన్ కౌన్సిల్ అధ్యక్షుడు ఆంటోనియా కోస్టా , ఐరోపా కమిషన్ అధ్యక్షురాలు ఉర్స్ లా వానడెర్ లేయన్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. భారత ఉప రాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్, ప్రధాని నరేంద్ర మోదితో పాటు పలువురు కేంద్ర మంత్రులు, ఇతర ప్రముఖులు పాల్గొన్నారు. ఈ వేడుకల్లో వేలాది మంది వీక్షకులు పాల్గొన్నారు.



# ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిలో క్వాంటమ్ వాలీ భవనాల శంకుస్థాపన

అమరావతి క్వాంటం వ్యాలీ భవనాల శంకుస్థాపన జరిగింది ఈ కార్యక్రమంలో గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, కేంద్ర మంత్రులు జితేంద్ర సింగ్, పెమ్మసాని చంద్రశేఖర్, రాష్ట్ర మంత్రులు నారా లోకేష్, కందుల దుర్గేష్, పీ నారాయణ, ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్ కుమార్, ఏపీ టెక్నాలజీ సర్వీసెస్ ఛైర్మన్ మన్నవ మోహనకృష్ణ పాల్గొన్నారు. వారితో బాటు ప్రొఫెసర్ కామకోటి, ప్రొఫెసర్ సత్యనారాయణ, ప్రొఫెసర్ మధుమూర్తి, ఐటీ సెక్రటరీ కాటంనేని భాస్కర్, ఎల్ అండ్ టీ ప్రతినిధి సతీష్, టీసీఎస్ ప్రతినిధి హారిక్ విన్, ఐబీఎమ్ ప్రతినిధి అమిత్ సింఘీ కూడా ఉన్నారు. అనంతరం ఇంటర్నేషనల్ ఇయర్ ఆఫ్ క్వాంటం సైన్స్ అండ్ టెక్నాలజీ, నేషనల్ క్వాంటం మిషన్ లక్ష్యాలకు అనుగుణంగా అమరావతి క్వాంటం వ్యాలీ హ్యాకథాన్ 2025లో విజేతలుగా నిలిచిన బృందాలకు సర్టిఫికెట్లతో సహా నగదు బహుమతుల చెక్కులను అందించారు.

## లండన్‌లో పర్యటించిన ఏపీ మంత్రి నారాయణ.. కీలక ప్రాజెక్టుల పరిశీలన

లండన్ లో మంత్రి నారాయణ బృందం పర్యటించారు. లండన్ స్ట్రాట్ ఫోర్డ్ లోని క్వీన్ ఎలిజబెత్ ఒలింపిక్ పార్క్ ను మంత్రి నారాయణ బృందం సందర్శించింది. 2012 లో ఒలింపిక్ గేమ్స్ కోసం నిర్మించిన పార్క్ లోని పలు క్రీడా పార్కులు పరిశీలించిన మంత్రి నారాయణ బృందం లండన్ స్టేడియం, లండన్ ఆక్వాటిక్స్ సెంటర్, హైడ్ పార్క్, లీ వ్యాలీ వేలోపార్క్ ల నిర్మాణాలు అధ్యయనం చేశారు.ఒలింపిక్స్ ప్రధాన క్రీడలైన ఫుట్ బాల్,రగ్బీ, బేస్ బాల్ గేమ్స్ నిర్వహించిన లండన్ స్టేడియం లో ఏర్పాట్లను పరిశీలించిన మంత్రి నారాయణ అమరావతిలో ఇంటర్నేషనల్ స్పోర్ట్స్ సిటీ నిర్మాణానికి సంబంధించి ఆయా స్టేడియంలు పరిశీలించారు. ఈ బృందంలో మంత్రి నారాయణతో పాటు మున్సిపల్ శాఖ ముఖ్య కార్యదర్శి సురేశ్ కుమార్, అమరావతి గ్రోత్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ ఎండీ శ్రీనివాస్‌లు ఉన్నారు. రెండు రోజుల లండన్ పర్యటనముగించుకుని మంత్రి నారాయణ బృందం ఖతార్ వెళ్లి వచ్చారు.





## అట్టహాసంగా అమరావతిలో గణతంత్ర దినోత్సవ వేడుకలు

ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిలోని నేలపాడు పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాల్గొన్నారు. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరిస్తూ ప్రదర్శించిన శకటాలను తిలకించారు. ఈ వేడుకల్లో గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ జెండా ఆవిష్కరించారు. ఈ వేడుకలకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేష్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రదర్శించిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను వివరిస్తూ సాగిన శకటాలు ఆకట్టుకున్నాయి.



# మహా సిటీ

RNI APTEL/2010/34498

Voume:15 February : 2026 Issue:8

Chief Editor, Printer, Publisher
**Kalidevi Subba Rayudu**
mahacityeditor@gmail.com

Associate Editor
**Kalidevi Madhavi**

Manager Advertising
**K Pavan Kumar**
**M Venkat Rao**

Production
**Gokul Grapixs**
gokulgrapixs@gmail.com

**MAHA CITY**
D.No.22. Flat 101,
Madhuranagar, Ameerpet
Hyderabad-38

Printer
**Karshak Art Printers**
Vidya Nagar, Hyderabad-44






# WPL 2026 విజేతగా ఆర్సీబీ, ఢిల్లీపై 6 వికెట్ల ఘన విజయం

ఉమెన్స్ ప్రీమియర్ లీగ్--2026 ట్రోఫీని రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు మళ్లీ తమ ఖాతాలో వేసుకుంది. వడోదర వేదికగా జరిగిన ఫైనల్‌లో ఢిల్లీ క్యాపిటల్స్‌పై 6 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించిన ఆర్సీబీ, రెండోసారి డబ్ల్యూపీఎల్ ఛాంపియన్‌గా అవతరించింది.

ఈ ఫైనల్ మ్యాచ్‌లో టాస్ గెలిచి తొలుత బ్యాటింగ్ చేసిన ఢిల్లీ క్యాపిటల్స్ నిర్ణీత 20 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 203 పరుగుల భారీ స్కోర్ చేసింది. కెప్టెన్ జెమిమా రోడ్రిగ్స్ అద్భుతంగా రాణిస్తూ కేవలం 37 బంతుల్లో 57 పరుగులు చేసి టాప్ స్కోరర్‌గా నిలిచింది. ఆమెకు తోడు లారా వోల్వార్డ్ 25 బంతుల్లో 44 పరుగులు, చినెల్ హెన్రీ 15 బంతుల్లోనే 35 పరుగులు చేసి ఢిల్లీ ఇన్నింగ్స్‌కు వేగం తెచ్చారు. ఆర్సీబీ బౌలింగ్‌లో అరుంధతి, సత్ఘరే, నడైన్ డిక్లార్క్ తలా ఒక్క వికెట్ సాధించారు.

అనంతరం 204 పరుగుల భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన ఆర్సీబీ, కేవలం 4 వికెట్లు మాత్రమే కోల్పోయి 19.4 ఓవర్లలోనే లక్ష్యాన్ని ఛేదించి విజేతగా నిలిచింది. ఓపెనర్ గ్రేస్ హ్యారిస్ త్వరగానే పెవిలియన్ చేరినప్పటికీ, కెప్టెన్ స్మృతి మంధానా మరియు జార్జియా వోల్ జట్టును అద్భుతంగా ముందుకు నడిపించారు. స్మృతి మంధానా 41 బంతుల్లో 12 ఫోర్లు, 3 సిక్స్‌లతో 87 పరుగులు చేసి మ్యాచ్‌ను పూర్తిగా తన ఆధీనంలోకి తీసుకుంది. మరో వైపు జార్జియా వోల్ 53 బంతుల్లో 79 పరుగులతో ఢిల్లీ బౌలర్లపై విరుచుకుపడింది.

ఈ ఇద్దరూ కలిసి రెండో వికెట్‌కు 165 పరుగుల భారీ భాగస్వామ్యాన్ని నెలకొల్పి ఆర్సీబీ విజయానికి బలమైన పునాది వేశారు. వడోదర మైదానంలో బౌండరీల వర్షం కురిపిస్తూ ఢిల్లీ బౌలింగ్‌ను చీల్చిచెదరగొట్టారు. అయితే వరుసగా వోల్, రిచా ఘోష్, స్మృతి మంధానా వికెట్లు పడటంతో ఢిల్లీ మ్యాచ్‌లోకి తిరిగి వచ్చే ప్రయత్నం చేసింది. కానీ 19వ ఓవర్‌లో రాధా యాదవ్ ఇచ్చిన కీలక క్యాచ్‌ను మిన్ను మణి జారవిడవడం ఢిల్లీకి భారీ దెబ్బగా మారింది. చివరి ఓవర్‌లో ఆర్సీబీ విజయానికి 9 పరుగులు అవసరమైన సమయంలో రాధా యాదవ్ వరుసగా రెండు ఫోర్లు బాది జట్టును విజయ తీరానికి చేర్చింది. దీంతో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు రెండో డబ్ల్యూపీఎల్ టైటిల్‌ను సొంతం చేసుకుంది. ఇక ఢిల్లీ క్యాపిటల్స్‌కు మాత్రం ఫైనల్‌లో ఇది వరుసగా నాలుగో ఓటమి కావడం గమనార్హం.










# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని తెలంగాణ రైజింగ్ ప్రతినిధి బృందం దావోస్ పర్యటన విజయవంతం

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని తెలంగాణ రైజింగ్ ప్రతినిధి బృందం దావోస్ పర్యటన విజయవంతంగా ముగిసింది. మూడు రోజుల పాటు జరిగిన వరల్డ్ ఎకనమిక్ ఫోరం సదస్సులో తెలంగాణ రైజింగ్ 2047 నిర్దేశిత లక్ష్యాలు, దార్శనికతను ప్రపంచానికి చాటడంలో ప్రతినిధి బృందం సఫలీకృతమైంది.

హైదరాబాద్‌లో డిసెంబర్ నెలలో జరిగిన తెలంగాణ గ్లోబల్ సమ్మిట్‌లో రాష్ట్ర ప్రభుత్వం రూ. 5.75 లక్షల కోట్ల పెట్టుబడులు సాధించింది. ఆ నేపథ్యంలో ఔజుఖీ2026 లో పెట్టుబడులకు మించి రాష్ట్ర భవిష్యత్ ప్రణాళికలు, సమగ్రాభివృద్ధిపై తెలంగాణ రైజింగ్
విజన్ లక్ష్యాలు, బృహత్ ప్రణాళికలను ప్రపంచానికి చాటి చెప్పాలన్న ప్రభుత్వ సంకల్పం నెరవేరింది.





మూడు రోజుల పాటు సాగిన ఈ పర్యటనలో ప్రతినిధి బృందం గ్లోబల్ కేపబిలిటీ సెంటర్లు, డేటా సెంటర్లు, క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీ, తయారీ రంగాల్లో పెట్టుబడులను ఆకర్షించింది. అలాగే ప్రభుత్వం ఏఐ, సస్టైనబిలిటీ, స్కిల్లింగ్ కార్యక్రమాలకు సంబంధించిన పలు అవగాహన ఒప్పందాలు కుదుర్చుకుంది.

ఈ పర్యటనలో ముఖ్యమంత్రి వరల్డ్ ఎకనమిక్ ఫోరం నిర్వహించిన రెండు కీలక సెషన్లలో పాల్గొన్నారు. దావోస్ 2026 సదస్సు అనంతరం ఫాలోఅప్‌గా జూలై, ఆగస్టు నెలల్లో హైదరాబాద్‌లో సమావేశం నిర్వహించాలని ముఖ్యమంత్రి సదస్సులో చేసిన ప్రతిపాదనకు సానుకూల స్పందన లభించింది.

ఈ మూడు రోజుల్లో ప్రపంచ స్థాయి ప్రముఖ కంపెనీలు, పారిశ్రామిక దిగ్గజాలతో 12 ముఖాముఖి సమావేశాల్లో ముఖ్యమంత్రి పాల్గొన్నారు. పలు కీలక సమావేశాలు, ప్రత్యేక సెషన్ల అనంతరం మూడు రోజుల తెలంగాణ ప్రతినిధి బృందం దావోస్ పర్యటనతో ముగిసింది.

దావోస్ పర్యటన ముగించుకుని ముఖ్యమంత్రి గారు జూరిచ్ వెళ్లారు. అక్కడి నుంచి అమెరికా పర్యటనకు వెళ్లారు. మంత్రులు దావోస్ నుంచి భారత్‌కు తిరుగు పయనమయ్యారు.



## అమెరికాలోని హార్వర్డ్ లో 'ఎగ్జిక్యూటివ్ ఎడ్యుకేషన్ ప్రోగ్రామ్' ను పూర్తి చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

అమెరికాలోని హార్వర్డ్ కెన్నెడీ స్కూల్లో ఎగ్జిక్యూటివ్ ఎడ్యుకేషన్ ప్రోగ్రామ్' ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పూర్తిచేశారు. జనవరి 25 నుండి 30 వరకు జరిగిన ఈ ప్రోగ్రామ్ లో రేవంత్ రెడ్డి తో పాటు 62 మంది విద్యార్థులు పాల్గొన్నారు. 21వ శతాబ్దంలో నాయకత్వం అనే అంశంపై ఈ ప్రోగ్రామ్ రోజు ఉదయం 7 నుంచి సాయంత్రం 6 వరకు నిర్వహించారు. అమెరికా లో ప్రస్తుతం తీవ్రమైన చలి ఉంది, ఈ చలి లోనే ముఖ్యమంత్రి శిక్షణా కార్యక్రమం జరిగింది. ప్రోగ్రాం విజయవంతంగా పూర్తిఅయిన సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో పాటు విద్యార్థులు అందరికీ ఫ్యాకల్టీ సభ్యులు సర్టిఫికెట్లు అందజేశారు అనంతరం గ్రూప్ ఫోటో దిగారు.



# చంద్రబాబు దావోస్ పర్యటన విజయవంతం

ఆంధ్రప్రదేశ్ బ్రాండ్ ఇమేజ్‌ను పెంచడం, రాష్ట్రానికి భారీగా పెట్టుబడులు తీసుకురావడమే లక్ష్యంగా ఇటీవల సాగిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దావోస్ పర్యటన విజయవంతమైంది. ఈ నాలుగు రోజులు ఒకవైపు ప్రపంచంలోని ప్రముఖ సంస్థల సీఈవోలు-అధిపతులతో, పలు దేశాల ప్రతినిధులతో చర్చలు జరుపుతూనే మరోవైపు రౌండ్ టేబుల్ సమావేశాలు, సదస్సుల్లో విరామం లేకుండా పాల్గొని ఆంధ్రప్రదేశ్






బ్రాండ్ ను కార్పొరేట్ దిగ్గజాల్లో బలంగా నాటారు. వాణిజ్య సంస్థల అధిపతులతో: ప్రపంచ ఆర్థిక సదస్సు వేదికగా ఏపీ బ్రాండ్ ఇమేజ్ ను పెంచటంలో ముఖ్యమంత్రి చంద్రబాబు బృందం విజయవంతమైంది. రాష్ట్రంలోని వనరులతో పాటు నైపుణ్యం కలిగిన మానవవనరులు, పౌరసేవల్లో టెక్నాలజీ వినియోగం, స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ తదితర అంశాలను సీఎం బృందం కార్పొరేట్ దిగ్గజాలముందుంచింది. ప్రపంచం దేశాల నుంచి దావోస్‌కు వచ్చిన పెట్టుబడిదారులను ఆకట్టుకోవడంలో చంద్రబాబు సంపూర్ణంగా సఫలమయ్యారు. వివిధ రంగాలకు చెందిన దాదాపు 15 ప్రపంచ అత్యున్నత వాణిజ్య సంస్థల అధిపతులతో సమావేశమై ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడులకు ఉన్న అనుకూలతలను వివరించారు. దావోస్ పర్యటనలో భాగంగా ప్రపంచ ఆర్థిక సదస్సు వేదిక వద్ద ఆర్సెలార్ మిట్టల్ చైర్మన్ లక్ష్మీ మిట్టల్, గూగుల్ క్లౌడ్ సీఈఓ థామస్ కురియన్, ఐబీఎం సీఈఓ అర్వింద్ కృష్ణ సహా 16 దిగ్గజ పారిశ్రామిక వేత్తలతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సమావేశమయ్యారు. 9కి పైగా సెషన్స్, సమావేశాలకు హాజరయ్యారు. ఆంధ్రప్రదేశ్ బ్రాండ్‌ను మరింత విస్తరించేందుకు రాష్ట్రంలో అమలు చేస్తున్న వివిధ పాలసీలను అంచనా వేసేందుకు కూడా వరల్డ్ ఎకనమిక్ ఫోరం సదస్సు దోహదం చేసిందని సీఎం చంద్రబాబు నాయుడు అభిప్రాయపడ్డారు. తన పర్యటనలో యూరప్‌లోని తెలుగు ప్రజలతో మమేకం అవుతూ తెలుగు డయాస్పోరా ద్వారా వారిలో ఆత్మవిశ్వాసం నింపారు. దావోస్ వేదికగా జాతీయ, అంతర్జాతీయ మీడియా సంస్థల ప్రతినిధులకూ ప్రత్యేక ఇంటర్వ్యూలు ఇచ్చిన సంగతి తెలిసిందే.




# బ్రాండ్ సీబీఎన్ వల్లే కంపెనీలు ఏపీకి వస్తున్నాయి: యూరప్ తెలుగు డయాస్పోరా సమావేశంలో మంత్రి లోకేష్






అభివృద్ధి అంటే గుర్తుకువచ్చేది సీఎం చంద్రబాబునాయుడు గారు. చంద్రబాబు గారి విజన్ సాధనకు తామంతా అహర్నిశలు కృషిచేస్తున్నామని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. దావోస్ వేదికగా వరల్డ్ ఎకనమిక్ ఫోరంలో పాల్గొనేందుకు స్విట్జర్లాండ్ వెళ్లిన మంత్రి లోకేష్.. జ్యూరిక్ లోని హిల్టన్ హోటల్ లో ఏపీఎన్ఆర్టీ ఆధ్వర్యంలో జరిగిన యూరప్ తెలుగు డయాస్పోరా సమావేశంలో సీఎం చంద్రబాబునాయుడు గారితో కలిసి పాల్గొన్నారు. ఈ సమావేశంలో యూరప్ లో ఉన్న 20 దేశాల నుంచి తెలుగువారు హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ..

**18 నెలల్లో రూ.23.50 లక్షల కోట్ల పెట్టుబడులకు ఎంవోయూలు**

ఈ సమావేశం ప్రజా ప్రభుత్వానికి ఒక అదృష్టం లాంటిది. ఏడాది క్రితం ఇలాంటి సమావేశం ఏర్పాటుచేసుకున్నాం. గతేడాది ఆంధ్రప్రదేశ్ గ్రోత్ స్టోరీ ఇక్కడే ప్రారంభం అయ్యింది. మీతో సమావేశం అయిన తరువాతే మేము దావోస్ మీటింగ్ కి అటెండ్ అయ్యాం. అక్కడి నుంచి తిరుగులేదు. ఇన్వెస్ట్ మెంట్ అంటే ఏపీ. 18 నెలల్లో రూ. 23.50 లక్షల కోట్ల పెట్టుబడులు.. తద్వారా 16 లక్షలకు పైగా ఉద్యోగాలు రాబోతున్నాయి. భారదేశానికి వచ్చిన పెట్టుబడుల్లో 25.3 శాతం ఒక్క ఆంధ్రప్రదేశ్ కే వచ్చాయి. పెట్టుబడుల్లో ఇప్పుడు ఏపీ నంబర్ 1. ఇందుకు కారణం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు.

గూగుల్ 15 బిలియన్ డాలర్స్ పెట్టుబడి ఏపీలో పెడుతోంది. ఆర్సెల్లార్ మిట్టల్ లక్షా యాభై వేల కోట్ల రూపాయలతో ఆంధ్రప్రదేశ్ లో అతిపెద్ద స్టీల్ ప్లాంట్ పెట్టబోతోంది. టిసిఎస్, కాగ్నిజెంట్, సత్వా, ఏఎన్ఎస్ఆర్, రెన్యూ ఇలా చెప్పుకుంటూ పోతే చాలా ఉన్నాయి. ఈ రోజు పారిశ్రామికవేత్తలు ఏపీ వైపు చూస్తున్నారంటే దానికి కారణం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు. ఒక్క మాటలో చెప్పాలంటే ఆయన చాలా రేర్ పీస్, యూనిక్ పీస్. చంద్రబాబు గారిని చూసి మనం బ్లైండ్ గా ఫాలో కావాలి.

ఆయనకు విజన్ ఉంది. ఆయన ఇంజినీరింగ్ కాలేజీలు ప్రారంభించినా, హైటెక్ సిటీ కట్టినా, శంషాబాద్ ఎయిర్ పోర్ట్ కట్టినా, భోగాపురం ఎయిర్ పోర్ట్ కట్టినా, ఆయన అమరావతి



కట్టినా, ఇప్పుడు క్వాంటమ్ టెక్నాలజీ అంటున్నా అనేకమంది విమర్శలు చేస్తారు, చేస్తూనే ఉంటారు. ఎర్రబస్సు రాని ఊరికి ఎయిర్ పోర్ట్ అవసరమా అని ఎగతాళి చేశారు. అక్కడే భోగాపురం ఎయిర్ పోర్ట్ నిర్మించి చూపించారు చంద్రబాబు గారు. ఏ దేశానికి వెళ్లినా తెలుగువారు ఉన్నారంటే కారణం చంద్రబాబు నాయుడు గారు.

**టీం 11 ముఖం చూసి ఎవరైనా రాష్ట్రంలో పెట్టబడులు పెడతారా?:**

ఏపీలో టీం 11 ఉంది. అర్థమైందా రాజా? అదో ఏడుగుగొట్టు టీం. పెట్టుబడులు తీసుకువస్తామంటే ఏడుస్తారు. పెట్టుబడుల కోసం సింగపూర్ కు వెళ్తే.. ఏపీకి రావద్దని ఆ ఏడుపుగొట్టు టీం ఈ-మెయిల్స్ పెట్టే పరిస్థితి. కొన్ని కంపెనీలను కలిస్తే ఏపీకి రావొద్దంటూ వారికి కూడా ఈ-మెయిల్స్ పెడుతున్నారు. సీఎం చంద్రబాబునాయుడు గారిని చూసి సదరు కంపెనీలు వస్తే మాత్రం క్రెడిట్ తీసుకోవాలనుకుంటారు. క్రెడిట్ చోరీ అంటారు. టీం 11 ముఖం చూసి ఎవరైనా రాష్ట్రంలో పెట్టబడులు పెట్టడానికి వస్తారా? కోడికత్తికి వారికి క్రెడిట్ ఇవ్వాలి. బాబాయిని లేపేసిన క్రెడిట్ ఇవ్వాలి. చెల్లినీ, తల్లినీ గెంటేసిన క్రెడిట్ ఇవ్వాలి. రూ. 700 కోట్ల ప్రజాధనంతో విశాఖలో ప్యాలస్ కట్టుకున్న క్రెడిట్ ఏడుపుగొట్టు టీంకి ఇవ్వాలి. చంద్రబాబు గారి విజన్ సాధనకు అహర్నిశలు కృషిచేస్తున్నాం.

# లాస్ ఏంజిల్స్ తెలుగు అసోసియేషన్ (LATA) సంక్రాంతి మేళ 2026 విజయవంతం

లాస్ ఏంజిల్స్ తెలుగు అసోసియేషన్ (LATA) సంక్రాంతి మేళా 2026 అద్భుతంగా, కన్నుల పండుగగా జరిగింది. అందరూ ఉత్సాహం పాల్గొనడంతో జాన్ కెనడీ హై స్కూల్ ప్రాంగణం అంతా ఒక చిన్న తెలుగు పల్లెటూరిని తలపించింది. ఈ వేడుకను ఇంత పెద్ద సక్సెస్ చేసినందుకు నిర్వాహకులు ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.

ఈ సందర్భంగా LATA ప్రెసిడెంట్ సుధీర్ పొట్టురి మాట్లాడుతూ, "మన తెలుగు సంస్కృతిని, సంప్రదాయాలను ఇక్కడి తర్వాతి తరాలకు అందించడమే లాటా ముఖ్య ఉద్దేశం. ఈ మేళాలో చిన్న పిల్లల నుండి పెద్దల వరకు అందరూ కలిసి పండుగను జరుపుకోవడం చాలా ఆనందంగా ఉంది" అని సంతోషాన్ని వ్యక్తం చేశారు.



కౌన్సెలేట్ జనరల్ ఆఫ్ ఇండియా, లాస్ ఏంజిల్స్ డా. కె జే శ్రీనివాస్ ఈ ఈవెంట్ కి ముఖ్య అతిధి గా విచ్చేసారు. సుమారు 2500 మంది పాల్గొన్న ఈ కార్యక్రమాన్ని చూసి కొంత ఆశ్చరాన్ని, ఆనందాన్ని వ్యక్త పరిచారు.

ఈ ఏడాది సంక్రాంతి సంబరాలు కొత్త రికార్డులను సృష్టించాయి: సుమారు 2400 మంది తెలుగు వారు భారీ సంఖ్యలో తరలివచ్చి పండుగ సందడిని పెంచారు. 400 పైగా చిన్న పిల్లల నుండి పెద్దల వరకు అందరూ ఎంతో ఉత్సాహంగా స్టేజ్ మీద తమ ప్రతిభను చాటారు. 250 మంది పైగా అహర్నిశలు శ్రమించి ఈ వేడుకను విజయవంతం చేసిన వాలంటీర్ల కృషి వెలకట్టలేనిది. 30 పైగా వెండర్స్ షాపింగ్ నుండి ఫుడ్ వరకు వివిధ రకాల స్టాల్స్ సందర్శకులను ఆకట్టుకున్నాయి. 10 గంటలకు పైగా వినోదం ఉదయం నుండి రాత్రి వరకు విరామం లేకుండా వినోదం వెల్లివిరిసింది.

పసందైన పండుగ భోజనం: మన సంప్రదాయాన్ని చాటిచెప్పే బంతి భోజనాలు అందరినీ మెప్పించాయి. మనం ఎంతగానో మిస్ అవుతున్న మన ఊరి భోజనం రుచిని ఇక్కడి వారందరికి మరొక సారి గుర్తు చేసాయి.

బయట ప్రాంగణంలో కోలాటం , నృత్య ప్రదర్శనలతో మొదలై, డప్పు , బ్యాండ్ ధరువులతో సందడి పతాక స్థాయికి చేరింది. స్థానిక తెలుగు వారందరినీ ఇలా ఒకే చోట చూడటం, మన ఆచారాలను జరుపుకోవడం చాలా ముచ్చటగా ఉంది అని పలువురు ఆనందాన్ని పంచుకున్నారు.

NASA SLI విద్యార్థులు నిర్వహించిన రాకెట్ బిల్డింగ్ వర్క్‌షాప్, కారు పందాలు (Cars Fight) మరియు Art Competition పిల్లల్లోని సృజనాత్మకతను వెలికితీశాయి. టెక్నాలజీ మరియు సంప్రదాయం కలిసిన ఇటువంటి ప్రోగ్రామ్స్ పిల్లలకు ఎంతో అవసరమని పలువురు ప్రశంసించారు.

ఇండోర్ సాంస్కృతిక కార్యక్రమాలు గణపతి పూజతో ఘనంగా ప్రారంభమయ్యాయి. డా.వీరయ్య మరియు లక్ష్మి చుండు, డా. వీర మసునేని, కిషోర్ కంఠమనేని, కుమార్ కోనేరు మరియు రాయుడు గారు ముఖ్య అతిధులుగా విచ్చేసి, జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకను మట్నదలుపెట్టారు. స్టేజ్ మీద జరిగిన ప్రదర్శనలు మన సంక్రాంతి సంబరాల్ని ద్విగుణీకృతం చేసాయి. సాంప్రదాయ భరతనాట్యం నుండి హుషారైన పాటల వరకు అన్ని నృత్య ప్రదర్సనలు ఆకట్టుకున్నాయి. అలాగే, అందరినీ పొట్టచెక్కలయ్యేలా నవ్వించిన వినోదం ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. చిన్న పిల్లల నుండి పెద్దల వరకు స్టేజ్ మీద పర్ఫామ్ చేస్తున్న తీరు చూస్తుంటే మన కళల పట్ల వారికి ఉన్న గౌరవం కనిపిస్తోంది అనిపించింది.



మెయిన్ ఈవెంట్‌కు ముందు నిర్వహించిన కార్యక్రమాలు కూడా గ్రాండ్ సక్సెస్ అయ్యాయి. వివిధ పట్టణాల్లో జరిగిన పోటీల్లో మన ఆడపడుచులు తమ ప్రతిభను చాటారు. విజేతలకు మేళా రోజున బహుమతుల ప్రధానం జరిగింది.

కైట్ ఫెస్టివల్ : Irvine, Cypress, Santa Clarita, Eastvale, Torrance నుండి Arcadia వరకు వివిధ ప్రాంతాల్లో ఎగిరిన గాలిపటాలు మనందరికీ చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తుచేశాయి.

ఈ అద్భుతమైన వేడుకను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాము. మన జాయ్ అలుక్కాస్ వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

ప్రోగ్రాంని విజయవంతం చేసిన ఎగ్జిక్యూటివ్ కమిటీ బోర్డు ఆఫ్ డైరెక్టర్ వివిధ కమిటీలకు, వాలంటీర్లు, దాతలు మరియు వెండరకు అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు. అలాగే సహకరించిన జాన్ కెనడీ హై స్కూల్ యాజమాన్యానికి కృతజ్ఞతలు.

చివరగా, మా పిలుపును అందుకుని విచ్చేసిన లాటా సభ్యులకు మరియు ప్రతి ఒక్క అతిధికి మా శిరస్సు వంచి నమస్కరిస్తున్నాము. మీరు లేనిదే ఈ సంక్రాంతి సంబరాలు ఇంత నిండుగా ఉండేవి కావు.

మీ ఆదరాభిమానాలే మాకు బలం మరిన్ని అద్భుతమైన వేడుకల్లో మళ్ళీ కలుద్దాం అని సెక్రటరీ లాటాకి ధన్యవాదాలు తెలిపారు.







## ఆంధ్ర కళా వేదిక ఆధ్వర్యంలో ఘనంగా సంక్రాంతి సంబరాలు

ఆంధ్ర కళా వేదిక ఆధ్వర్యంలో సంక్రాంతికి వస్తున్నాము సాంస్కృతిక మీవాత్సవం ఖతార్‌లోని ఆల్‌వక్రాలో ఉన్న డీపీఎస్ ఎమఐఎస్ పాఠశాలలో వైభవంగా నిర్వహించారు. హరిదాసు, కోడిపుంజు, గాలిపటం, పాలు పొంగించే సంప్రదాయ అలంకరణలు వేదికను మకర సంక్రాంతి పండుగలా మార్చాయి. ఏకేవీ కమిటీ సభ్యులు సంప్రదాయ వస్త్రాలు ధరించి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఏకేవీ అధ్యక్షుడు రమణయ్య కమిటీ సభ్యులు, వేదిక సభ్యుల సహకారాన్ని ప్రశంసించారు. నటి భూదేవి నృత్యం, జానపద గాయకులు, సరళ, జాన్ పాడిన గీతాలు ఆహుతులను పల్లె వాతావరణానికి తీసుకెళ్లాయి. టీడీ జనార్దన్ ( అన్న ఎన్టీఆర్ లిటరేచర్ కమిటీ చైర్మన్) మాట్లాడుతూ తెలుగు భాష, యాస, తెలుగు రాష్ట్ర కీర్తిని ప్రపంచ తెలుగు దేశాలకు తెలియజేసిన ఎన్టీఆర్ గురించి అద్భుతంగా వర్ణించారని మంథని వాస్తవ్యుడు రామడుగు వేణుగోపాల్ ఊతార్ నుంచి వివరించారు. సుమారు 80 మంది కళాకారుల భాగాస్వామ్యంతో నృత్య నాటిక ప్రేక్షకులను ఆకట్టుకుంది. 40 మంది కళాకారులతో శ్రీకృష్ణ లీల ప్రదర్శన అలరించింది. కృష్ణ చైతన్య, మాళవిక యుగళ గీతాలు ప్రేక్షకులను ఉర్రూతలూగించాయి. డాన్స్ మాస్టర్లు సత్య, తేజస్విని తమ డ్యాన్స్‌తో ఉత్సాహం నింపారు. నటుడు పృథ్వీ కుమార్తె శ్రీలు చేసిన నృత్యం ఆకట్టుకుంది. ఖతార్‌లోని భారత రాయబారి విపుల్ ఈ సందర్భంగా అందరికీ అభినందనలు తెలిపారు.



## కాన్సాస్ సిటీలో ఘనంగా సంక్రాంతి సంబరాలు

కాన్సాస్ సిటీ తెలుగు సంఘం ఆధ్వర్యంలో స్థానిక హిందూ దేవాలయంలో సంక్రాంతి సంబరాలు ఘనంగా జరిగాయి. దీనిలో భాగంగా ఆడావారికి ముగ్గుల పోటీలు, పిల్లలకు చదరంగం, చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. పోటీలు జరుగుతున్నంత సేపు కళాకారులు అందరు మాతృదేశంలో తమ సంక్రాంతి సంప్రదాయాలను సరదాగా నెమరు వేసుకున్నారు. కార్యక్రమానికి రేణుకా దేవి వేనుం వ్యాఖ్యాతగా వ్యవహరించారు. పోటీల్లో గెలిచిన వారికి దుర్గ తెల్ల, సుచరిత వాసం, రాధిక గాదె బహుమతులు అందచేశారు. ఈ కార్యక్రమం విజయవంతం అవ్వడానికి సహకరించిన సంఘం కార్యవర్గం సభ్యులకు, స్పాన్సర్స్‌కు అధ్యక్షుడు మధు గంట, ట్రస్ట్ బోర్డ్ కార్యదర్శి శ్రీనివాసులు రెడ్డి చేవూరు ధన్యవాదాలు తెలిపారు.




## హ్యూస్టన్ లో సంక్రాంతి సంబరాలు

హ్యూస్టన్‌లో సంప్రదాయ గ్రామీణ వాతావరణాన్ని తలపింజేస్తూ తెలుగు వారి సంక్రాంతి సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుక గ్రేటర్ హ్యూస్టన్ ప్రాంతంలోని తెలుగు ప్రజలను ఒక వేదికపై కలిపి, భారతీయ సంస్కృతి, వారసత్వాన్ని గుర్తుచేసింది. తెలుగు సంప్రదాయ వేషదారణలో హాజరైన తెలుగు వారు గంగిరెద్దుల ఊరేగింపు, కోలాటం, భోగి మంటలు వంటి మన సంప్రదాయాలను స్మరింపజేసే కార్యక్రమాల్లో పాల్గొన్నారు.సంక్రాంతి సంబరాలు, మన తెలుగు వైభవం కార్యక్రమానికి కనకం బాబు, అంజనేయులు కోనేరు, జితేందర్ రెడ్డి, శ్రీధర్ కన్నునకుంట్ల, పూర్ణ లంక, మురళీ, పద్మశ్రీ ముత్యాల, లక్ష్మీ, అనురాధ, స్నేహలత రెడ్డి, ఆశాజ్యోతి, హనుమాన్ దత్త యోగా సెంటర్ ఎగ్జిక్యూటివ్ కమిటీ సహకరించారు.పొంగల్ వంటల ఆతిథ్యం అందరి మనసును దోచుకుంది. హనుమాన్ దత్త యోగా సెంటర్‌లో కార్యక్రమం కోసం ఆవరణం తీర్చిదిద్దిన విధానం ఆకర్షణగా నిలిచింది. అందమైన అలంకరణలు, సంప్రదాయ సంక్రాంతి పాటలు, రంగుల ముగ్గులు కలసి ఉత్సవ ఉల్లాసాన్ని రెట్టింపు చేశాయి. పిల్లలు, యువత, పెద్దలు పాల్గొని మన తెలుగు సంస్కృతిలోని ఆనందాన్ని ఆస్వాదించారు. మహిళలు కోలాటం, ముగ్గులు కార్యక్రమాల్లో పాల్గొని మన సమూహా జీవన శైలిని, సంప్రదాయాలను స్ఫురింపజేశారు.

## తెలుగు అసోసియేషన్ అఫ్ జపాన్ (TAJ-తాజ్) ఆధ్వర్యంలో సంక్రాంతి-2026 సంబరాలు

సంక్రాంతి-2026 సందర్భంగా తెలుగు అసోసియేషన్ అఫ్ జపాన్ (రూజీ--తాజ్) ఆధ్వర్యంలో గత కొద్ది రోజుల్లో వనభోజనాలు, టగ్ ఆఫ్ వార్, పిల్లలకి డ్రాయింగ్ ఈవెంట్, క్రికెట్ పోటీలు, మహిళలకి ముగ్గుల పోటీలు, కైట్ ఫెస్టివల్ నిర్వహించారు. కొసమెరుపుగా జనవరి 10న రోజంతా సాగిన శాస్త్రీయ మరియు సినీ నృత్యాలు, పాటలు మరియు ఇతర సాంస్కృతిక ప్రదర్శనలు పెద్ద ఎత్తున పాల్గొన్న తెలుగు,జపనీస్ వారికి చిరస్మరణీయ అనుభూతిని కలిగించాయి. ఉద్యోగ రీత్యా విదేశాల్లో ఉన్నప్పటికీ తెలుగు సంస్కృతి, సంప్రదాయాలను మరిచిపోకుండా తదుపరి తరాలకు అందించే రీతిలో తెలుగు అసోసియేషన్ అఫ్ జపాన్ (TAJ--తాజ్) నిరంతరం కృషి చేస్తూ అందరి ప్రశంసలు అందుకుంటుంది.ఈ కార్యక్రమంలో పిల్లలు పెద్దలు అందరూ ఎంతో ఉత్సాహంగా కలిసి జరుపుకున్నారు.



# ఘనంగా తెలుగు అసోసియేషన్ ఆఫ్ లండన్ (తాల్) సంక్రాంతి వేడుకలు

లండన్ లోని తెలుగువాళ్ళు తెలుగు అసోసియేషన్ ఆఫ్ లండన్ (తాల్) ఆధ్వర్యంలో సంక్రాంతి ఉత్సవాలను వైభవంగా జరుపుకున్నారు. లండన్, పరిసర ప్రాంతాల నుంచి 700 మందికి పైగా తెలుగు వారు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. బొమ్మల కొలువు, భోగి పళ్లు, ముగ్గుల పోటీ, వంటల పోటీ, గాలిపటాల తయారీ పోటీలు, తదితర కార్యక్రమాలతో వాతావరణం ఉత్సాహంగా మారింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రెడ్‌బ్రిడ్జ్ మేయర్ కౌన్సిలర్ బెవర్లీ బ్రూవర్, సమాజం పట్ల తాల్ నిబద్ధతను ప్రశంసించారు. సాంస్కృతిక వైవిధ్యాన్ని ఒక వేదిక మీదకు తెచ్చేందుకు సంస్థ చేస్తున్న ప్రయత్నాన్ని, అంకితభావాన్ని ప్రశంసించారు. యువత తమ సాంస్కృతిక మూలాలను గుర్తించి ఆ భాండాగారాన్ని ముందుకు తీసుకువెళ్లవలసిన అవసరం ఉందని అన్నారు. గిరిధర్, రాయ్.బి, విజయ్.బి, అనిల్ అనంతుల సహాయ సహకారాలతో నూూా మహిళా సభ్యులు ఉమ గీర్వాణి, హిమబిందు, సురేఖ, స్వప్న.బి, స్వప్న.జి, శాలిని, జ్యోత్స్న, షాజ్మా ఈ కార్యక్రమాలను నిర్వహించారు. నిధుల సేకరణ ప్రయత్నాలకు ట్రస్టీలు వెంకట్ నీల, రవి కుమార్ రెడ్డి మోచెర్ల, కోశాధికారి అనిల్ అనంతుల నాయకత్వం వహించారు. తాల్ చేపట్టిన ప్రతి కార్యక్రమానికి మద్దతు, సహకారాన్ని అందించిన తల్లిదండ్రులు, సభ్యులు, వాలంటీర్లకు చైర్మన్ రవి సబ్బా కృతజ్ఞతలు తెలిపారు. తాల్ కల్చరల్ సెంటర్ అందించే విభిన్న శిక్షణా తరగతుల గురించి ట్రస్టీ అశోక్ మాడిశెట్టి వెల్లడించారు. సంప్రదాయ నృత్యం, సంగీతం నుంచి భాషా బోధన వరకు, ఈ తరగతులు అన్ని వయసుల వారికీ తమ తెలుగు వారసత్వంతో కనెక్ట్ అవ్వడానికి శక్తివంతమైన వేదికను అందిస్తాయని తెలిపారు. మార్చి 21న జరగబోతున్న తాల్ ఉగాది 2026 వేడుకలకు కన్వీనర్ వాసు మేరెడ్డి ఆహ్వానించారు. మురళి కె, విజయ్ బి, నాగ జి, రవి డి, వాజిద్, క్రాంతి ఆర్, శ్రీ రామ్ తదితర వాలంటీర్లకు గిరిధర్ పుట్లూర్ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

మంత్రముగ్ధులను చేసే బొమ్మల కొలువు అలంకరణల నుంచి అద్భుతమైన రంగోలి పోటీ వరకు వేడుకలోని ప్రతి అంశాన్ని నిబద్ధత, కృషితో నిర్వహించారని తెలిపారు.








# గ్రేటర్ బోస్టన్ తెలుగు అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా సంక్రాంతి సంబరాలు

గ్రేటర్ బోస్టన్ తెలుగు అసోసియేషన్ (టీఏజీబీ) ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు విజయవంతమయ్యాయి. స్థానిక బెల్లింగ్‌హామ్ హైస్కూల్‌లో జరిగిన ఈ వేడుకకు 650 మందికి పైగా ప్రవాస తెలుగువారు హాజరై, మన సంస్కృతీ సంప్రదాయాలను ఘనంగా చాటి చెప్పారు. ఈ వేడుకల్లో ప్రముఖ భారతీయ సినీ గాయని షణ్ముఖ ప్రియ అండ్ టీం లైవ్ మ్యూజికల్ కాన్సర్ట్ ప్రధాన ఆకర్షణగా నిలిచి, ప్రేక్షకులను మంత్రముగ్ధుల్ని చేసింది. ఈ సందర్భంగా టీఏజీబీ ప్రెసిడెంట్ శ్రీనివాస్ గొంది మాట్లాడుతూ ఈ ఏడాది సంక్రాంతి వేడుకలను అన్ని తరాల వారిని అలరించేలా నిర్వహించాలన్న తమ సంకల్పం నెరవేరినందుకు చాలా సంతోషంగా ఉందని హర్షం వ్యక్తం చేశారు. 650 మంది సభ్యులు ఒకేచోట చేరి మన పండుగను జరుపుకోవడం గర్వకారణమన్నారు. స్థానిక కళాకారుల ప్రతిభకు, షణ్ముఖ ప్రియ వంటి అంతర్జాతీయ స్థాయి గాయని ప్రతిభ తోడవ్వడం ఈ కార్యక్రమానికి మరింత వన్నె తెచ్చిందన్నారు. 2026-27 నూతన కార్యవర్గం నేతృత్వంలో టీఏజీబీని మరింత ఉన్నత శిఖరాలకు తీసుకెళ్లేందుకు ఈ విజయం ఒక చక్కని మార్గమవుతుందని పేర్కొన్నారు. బోర్డ్ ఆఫ్ ట్రస్టీ చైర్మన్ అంకినీడు రావి మాట్లాడుతూ ఈ వేడుకల విజయానికి బోర్డ్ ఆఫ్ ట్రస్టీ, ఎగ్జిక్యూటివ్ కమిటీ, గ్రాండ్ స్పాన్సర్ల మధ్య ఉన్న సమన్వయమే కారణమని ఆయన తెలిపారు.



కార్యవర్గం పక్కా ప్రణాళికతో కార్యక్రమాన్ని విజయవంతం చేసిందన్నారు. టీఏజీబీ ఎప్పుడూ తన సామాజిక బాధ్యతను, సాంస్కృతిక విలువలను కాపాడటంలో ముందుంటుందన్నారు. రాబోయే రోజుల్లోనూ ఇదే ఉత్సాహంతో మరిన్ని అద్భుతమైన కార్యక్రమాలు నిర్వహిస్తామని ఆయన తెలిపారు.



# తెలుగు సంస్కృతి, సంప్రదాయాలతో వైభవంగా తానా (TANA) మిడ్ అట్లాంటిక్ సంక్రాంతి సంబరాలు

తానా మిడ్-అట్లాంటిక్ టీమ్ వెస్ట్ చెస్టర్ లో జనవరి 17వ తేదీన నిర్వహించిన సంక్రాంతి సంబరాల్లో దాదాపు 1500మందికిపైగా వచ్చిన జనసందోహం నిర్వాహకులకు, కళాకారులకు ఉత్సాహాన్ని ఇచ్చింది. దానికితోడు సంక్రాంతి థీమ్ ను ప్రతిబింబించేలా చేసిన కార్యక్రమాలు, పోటీలు అందరిలోనూ పాల్గొనేలా చేశాయి. తానా మిడ్ అట్లాంటిక్ కు చెందిన బోర్డ్ డైరెక్టర్ రవిపొట్లూరి ఆధ్వర్యంలో తానా మిడ్-అట్లాంటిక్ రీజినల్ రిప్రజెంటేటివ్ ఫణి కంతేటి, తానా బెనిఫిట్ కోఆర్డినేటర్ వెంకట్ సింగుల మార్గదర్శకత్వంలో ఈ వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. తెలుగు సంస్కృతి, సంప్రదాయాలకు పెద్ద పీట వేస్తూనే మరోవైపు చిన్నారులు పాడిన సినిమా పాటలు ఎంతోమందిని అలరింపజేశాయి. యాంకర్లు శ్వేత కొమ్మోజి, మనీషా మేక కూడా కార్యక్రమాల విజయానికి తమవంతుగా వ్యాఖానాలను జోడించి ప్రేక్షకుల మనస్సులను దోచుకున్నారు. సాంప్రదాయ భోగిపళ్లు కార్యక్రమంలో ఎంతోమంది పిల్లలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పెద్దలు వారిపై భోగిపళ్ళు పోసి ఆశీర్వదించారు.

సంక్రాంతి వేడుకలను పురస్కరించుకుని నిర్వహించిన ముగ్గుల పోటీలు, కిడ్స్ విలేజ్ థీమ్ కాంటెస్ట్ కు మంచి స్పందన వచ్చింది. ఎంతోమంది తమ నైపుణ్యాన్ని ప్రదర్శిస్తూ ఈ పోటీల్లో పాల్గొన్నారు. పోటీల్లో పాల్గొన్నవారిని తానా నాయకులు అభినందించారు. ఇటీవల తానా మిడ్ అట్లాంటిక్ తన సేవా కార్యక్రమాల్లో భాగంగా స్థానిక ఫుడ్ బ్యాంకుల కోసం 7,000 పౌండ్లకు పైగా ఆహారాన్ని విరాళంగా సేకరించడంలో ప్రతిభ కనబరిచిన యువ వలంటీర్లను ఈ సంక్రాంతి వేడుకల్లో సత్కరించడం హైలైట్ గా నిలిచింది. వెస్ట్ వైట్ ల్యాండ్ టౌన్ షిప్ బోర్డ్ ఆఫ్ సూపర్ వైజర్స్ వైస్-ఛైర్ మిస్టర్ రాజేష్ కుంభార్దరే ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా విచ్చేసి వలంటీర్లను సత్కరించారు.

తానా అధ్యక్షుడు డాక్టర్ నరేన్ కొడాలి, తానా బోర్డ్ డైరెక్టర్ రవి పొట్లూరి తదితరులు ఈ వేడుకలను వైభవంగా నిర్వహించిన తానా మిడ్-అట్లాంటిక్ టీమ్ ను అభినందించారు. తానా కమ్యూనిటీ నాయకులు సతీష్ తుమ్మల, సునీల్ కోగంటి, సతీష్ చుండ్రు తదితరులతోపాటు ఈవెంట్ కోఆర్డినేటర్లు సురేష్ యలమంచిలి, కృష్ణ నందమూరితోపాటు మిడ్ అట్లాంటిక్ టీమ్ నాయకులు, వలంటీర్లు ఈ వేడుకల విజయవంతానికి కృషి చేశారు.

ఈ వేడుకలకు గ్రాండ్ స్పాన్సర్ గా వ్యవహరించిన క్రాస్ రోడ్స్, గోల్డెన్ స్పాన్సర్స్ గా ఉన్న శ్రీధర్ అంచూరి మరియు సురేష్ బందుగులకు, కమలం ది డెకర్ కంపనీకి, అతిథులకు, వలంటీర్లకు కమ్యూనిటీ నాయకులకు, ఈ వేడుకకు సహకరించిన అందరికీ తానా మిడ్-అట్లాంటిక్ టీమ్ ధన్యవాదాలు తెలియజేసింది.

తానా మిడ్ అట్లాంటిక్ టీమ్-సరోజ పావులూరి, దీప్తి కోక, మనీషామేక, శైలజ కస్తూరి, సునీత యాగ్వాల, మైత్రి నూకల, బిందు ఆలపాటి, రమ్య మాలెంపాటి, ఇందు సందడి, రాణి తుమ్మల, భవానీ క్రొత్తపల్లి, అనుపమ యలమంచి, భవానీమామిడి, నీలిమ వోలేటి, రవీన తుమ్మల, శ్రావణి రాయలతోపాటు, విశ్వనాథ్ కోగంటి, శ్రీధర్ సాధినేని, శ్రీకాంత్ గూడురు, గోపి వాగ్వాల, ప్రసాద్ క్రొత్తపల్లి, కోటి యాగంటి, వెంకట్ ముప్పా, రమేష్ గుట్ట, శ్రీనివాస్ కోట, శ్రీనివాస్ అబ్బూరి, ప్రసాద్ కస్తూరి, రంజిత్ కోమటి, రంజిత్ మామిడి, మూర్తి నూతనపాటి, చందు భాతుస్కర్, సంతోష్ రౌతు, సత్య పొన్నగంటి, రాజు గుండాల, రాధాకృష్ణ మూల్పూరి, నాయుడమ్మ యలవర్తి,




# సౌదీలో ఘనంగా సంక్రాంతి సంబరాలు

సౌదీ అరేబియా తెలుగు సంఘం ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలను ఘనంగా నిర్వహించారు. రియాద్‌లో నిర్వహించిన ఈ వేడుకల్లో పెద్ద ఎత్తున తెలుగువారు పాల్గొన్నారు. తెలుగు సంస్కృతి, సంప్రదాయాలు ఉట్టిపడేలా వేడుకలు నిర్వహించారు. ఎడారి మధ్యలో పండుగ వాతావరణాన్ని ఆవిష్కరించి రోజంతా ఉత్సాహంగా గడిపారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. చిన్నారులు ప్రదర్శించిన దశావతారాల నాటిక.. సంస్కృతి, భక్తి, విలువలకు ప్రతీకగా నిలిచింది. సంప్రదాయ జానపద నృత్యాలు, తెలుగు పాటలపై బృంద నృత్యాలు ప్రేక్షకుల నుంచి ప్రశంసలు పొందాయి. వైకుంఠపాళి, రింగ్ గేమ్స్, గుండాట, ఏడు పెంకులాట, గిల్లీ దండ మొదలైన ఆటల్లో పిల్లలతో పాటు పెద్దలూ ఉత్సాహంగా పాల్గొని నాటి జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. మహిళలకు రంగోలి, సంప్రదాయ వంటల పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. అనంతరం సంప్రదాయ తెలుగు వంటకాలతో భోజనాలు ఏర్పాటు చేశారు. ఉదయం 10 గంటలకు ప్రారంభమైన ఈ సంక్రాంతి సంబరాలు.. రాత్రి 10 గంటల వరకు కొనసాగాయి. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా రియాద్‌లోని భారత దౌత్యకార్యాలయం ప్రతినిధి విపుల్ బవా హాజరయ్యారు. సౌదీ అరేబియా తెలుగు సంఘం చేపడుతున్న కార్యక్రమాలను ఆయన ప్రశంసించారు. ఇతర దేశాల్లో ఉన్నా తెలుగు సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుతున్నారని.. సామాజిక సేవా కార్యక్రమాలు, ఐక్యత కోసం చేస్తున్న కృషిని ఆయన అభినందించారు. టాసా అధ్యక్షుడు ఆనందరాజు గుండుబోగుల, సుచరిత కందుల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. చేతన, ప్రియాంక, సత్తి బాబు, నాగార్జున, ఆనందరాజు, ఆనంద్ పోకూరి, పావని, అర్చన, లక్ష్మి.కె, రమ్య, సునిత ఆషాడపు , భారతి వి, రజిని, హరిత, విజయ లక్ష్మి, సంధ్య, కస్తూరి, అపర్ణ, వంశీ, నజీముద్దీన్, బాలాజీ, షౌకత్, చంద్ర, జానీబాషా, ముజామిల్ షేక్ , రంజిత్ చిత్తులూరి, గోవిందరాజులు, నాగార్జున, జగదీష్, శివారెడ్డి, భవాని శంకర్, సునీత, లావణ్యలు వివిధ విభాగాల బాధ్యతలను సమన్వయంతో నిర్వర్తించి విజయవంతం చేశారు.



# మాధవి లోకిరెడ్డి నేతృత్వంలో ఉత్తర టెక్సాస్ తెలుగు సంఘం (TANTEX) 2026 నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం

తెలుగు భాష, సాహిత్య, సాంస్కృతిక రంగాలకు ఎల్లప్పుడూ పట్టం కట్టే ఉత్తర టెక్సస్ తెలుగు సంఘం (TANTEX) వారు 2026 సంవత్సరానికి ఎన్నికైన నూతన కార్యవర్గాన్ని జనవరి 11 వ తేదీన డాలస్ లో జరిగిన గవర్నింగ్ బోర్డు సమావేశం లో ప్రకటించారు. ఈ సందర్భంగా మాధవి లోకిరెడ్డి సంస్థ అధ్యక్షులుగా పదవీబాధ్యతలు స్వీకరించారు. 1986 లో ప్రారంభించబడి 40వ వార్షికోత్సవం జరుపుకొంటున్న ఘన చరిత్ర కలిగిన ఉత్తర టెక్సస్ తెలుగు సంఘం (TANTEX) సంస్థకు 2026 వ సంవత్సరానికి అధ్యక్ష పదవీ బాధ్యతలు స్వీకరించడం తన అదృష్టంగా భావిస్తున్నానని చెప్పారు. ఉత్తర అమెరికా లోనే ప్రతిష్ఠాత్మక సంస్థ అయిన ఉత్తర టెక్సస్ తెలుగు సంఘం (TANTEX)ను ముందుండి నడపవలసిన బాధ్యతను తన మీద పెట్టిన ఉత్తర టెక్సస్ తెలుగు సంఘం (TANTEX) సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలుపుతూ, సంస్థ ప్రమాణాలను మరింత పెంచే దిశగా నూతన కార్యక్రమాలను ఈ సంవత్సరం చేయడానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని, ఇందుకు కార్య నిర్వాహక బృందము మరియు పాలక మండలి పూర్తి సహకారాన్ని ఆశిస్తున్నానని తెలియజేసారు.

**అధికారిక కార్యనిర్వాహక బృందం:** అధ్యక్షులు : మాధవి లోకిరెడ్డి, సంయుక్త కార్యదర్శి : లెనిన్ తుళ్లూరి, ఉత్తరాధ్యక్షుడు: ఉదయ్ కిరణ్ నిడిగంటి, కోశాధికారి: దీప్తి సూర్యదేవర ఉపాధ్యక్షులు : సునీల్ సూరపరాజు, సంయుక్త కోశాధికారి: లక్ష్మీనరసింహ పోపూరి కార్యదర్శి : LN కోయ, తక్షణ పూర్వాధ్యక్షులు: చంద్రశేఖర్ రెడ్డి పొట్టిపాటి, దీపిక రెడ్డి, RBS రెడ్డి, శివా రెడ్డి వల్లూరు, రవి కదిరి , అర్పిత ఓబులరెడ్డి, అనిత ముప్పిడి, పార్థ సారథి గొర్ల, శాంతి నూతి, మల్లికార్జున మురారి, పవన్ నర్రా, కమలాకర్ దేవరకొండ, వెంకట్ బొల్లా.






**పాలక మండల బృందం:** అధిపతి : దయాకర్ మాడా, ఉపాధిపతి: జ్యోతి వనం, ఐతీ. శ్రీనాథ వట్టం, ఐతీ. శ్రీనాథ రెడ్డి పలవల, రాజా రెడ్డి, ప్రవీణ్ బిల్లా, కల్యాణి తాడిమేటి.

కొత్త పాలక మండలి మరియు కార్యవర్గ బృందాల సూచనలు, సహాయ సహకారాలతో, సరికొత్త ఆలోచనలతో 2026 లో అందరిని అలరించే మంచి కార్యక్రమాలు చేయనున్నామని, స్థానిక తెలుగు వారి ఆశీస్సులు, ఆదరణ ఉంటాయని ఆశిస్తున్నానని సంస్థ నూతన అధ్యక్షులు మాధవి లోకిరెడ్డి తెలిపారు. 2025 సంవత్సరంలో టాంటెక్స్ అధ్యక్షుడుగా పని చేసి, పదవీ విరమణ చేస్తున్న తక్షణ పూర్వాధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డి పొట్టిపాటి మాట్లాడుతూ మాధవి లోకిరెడ్డి గారి నేతృత్వంలో ఏర్పడిన 2026 కార్యవర్గ బృందం నిర్వహించబోయే కార్యక్రమాలకు సంపూర్ణ సహకారాలు అందించడానికి సిద్ధంగా ఉన్నాను అని తెలిపారు.ప్రమాణ స్వీకారోత్సవానికి విచ్చేసిన విశిష్ట అతిథులందరికీ మాధవి లోకిరెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు– TPAD ఫౌండేషన్ సభ్యులు–అజయ్ రెడ్డి ఏలేటి, రావు కలవల, రఘువీర్ బండారు మరియు జానకిరామ్ మందాడి; TANTEX గత అధ్యక్షులు, డా. NRU & సతీష్ బండారు; శారద సింగిరెడ్డి, 2026 DARA అధ్యక్షులు శివారెడ్డి లేవక మరియు సభ్యులు తిరుమల రెడ్డి కుంభం. 2025 ఎన్నికలను సజావుగా నిర్వహించినందుకు మహేష్ ఆదిభట్ల మరియు TANTEX గత అధ్యక్షులు సుబ్బు జొన్నలగడ్డ మరియు మొత్తం ఎన్నికల కమిటీ బృందానికి ఆమె ప్రత్యేక ధన్యవాదాలు, పత్రికా మరియు టీవీ మీడియాకు ధన్యవాదాలు తెలిపారు.

# ఉత్తర అమెరికా తెలుగు సొసైటీ (NATS) బోర్డు నూతన ఛైర్మన్‌గా కిషోర్ కంచర్ల నియామకం

అమెరికాలో తెలుగు వారికి సేవలను అందిస్తున్న ఉత్తర అమెరికా తెలుగు సొసైటీ (నాట్స్ ) బోర్డు ఛైర్మన్‌గా ఎన్నికయ్యారు. కిషోర్ కంచర్ల ఆంధ్రప్రదేశ్ లోని కృష్ణా జిల్లా గుడివాడ పామర్రు దగ్గర రిమ్మనపూడి గ్రామానికి చెందిన సినీ నిర్మాత దర్శకులు పూర్ణచంద్ర రావు –విజయ లక్ష్మి దంపతులకు జన్మించారు. దాదాపు 25 సంవత్సరాల క్రితం అమెరికా వెళ్లిన కిషోర్ అక్కడ ఐటి రంగంలో వుంటూ హోటల్ బిజినెస్ లోకి వెళ్లి అమెరికాలో 2011లో డాలస్ లో బావర్చి హోటల్ ని ప్రారంభించి అనతి కాలంలోనే వేగంగా విస్తరించాడు. అమెరికా అంతటా 50 శాఖలను ఏర్పాటు చేశారు. నాణ్యమైన రుచికరమైన ఆహారం అందించడమే తన విజయ రహస్యమని కిషోర్ చెబుతారు. తెలుగువారి రుచులను అమెరికాకు పరిచయం చేశారు. కిషోర్ కంచర్ల ఐటి, హోటల్ వ్యాపారంతో పాటు అర్కాస్సా వెంచర్స్ పేరుతో రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నారు, సుమారు 600 మిలియన్ డాలర్ల వ్యాపారం నిర్వహిస్తున్నారు. మార్బుల్ మైనింగ్, పినాకిల్ సర్వీసెస్ తో పాటు అలబామా , డాలస్, అట్లాంటా, ఐటి, కంపెనీలు, ఆరోగ్య రంగాల్లో సేవలను అందిస్తూ ఎంతో మందికి ఉద్యోగ ఉపాధి అవకాశాలను కల్పిస్తున్నారు. కిషోర్ తండ్రి పూర్ణ చంద్ర రావు సినీ నిర్మాత కావడంతో సినీ పరిశ్రమలో మంచి పరిచయాలు వున్నాయి. సంగీత దర్శకుడు ఇళయరాజ , సూపర్ స్టార్ కృష్ణ, మహేష్ బాబు, కీరవాణి, మణిశర్మ, ఆర్ బి పట్నాయక్, సింగర్ మను, దర్శకుడు రాఘవేంద్రరావు ,బి గోపాల్ తదితరులతో మంచి పరిచయం వుంది. సమాజానికి సంపాదించినది తిరిగి ఇవ్వాలని నమ్ముతారు అందుకే నాట్స్ ద్వారా సేవా కార్యక్రమాలు నిర్వహించడమే కాక సంస్థ శాఖలను విస్తరించి సేవా కార్యక్రమాలు ఇంకా బలోపేతం చేస్తామని చెప్పారు. 2008 నుండి కిషోర్ కంచర్ల పలు పదవులలో ఉన్నారు. 2013 లలో డల్లాస్ నాట్స్ సంబరాలకు మద్దతు అందించారు, 2019 నాట్స్ తెలుగు సంబరాలకు కమిటీ ఛైర్మన్ గా వ్యవహరించారు. కోవిడ్ సమయంలోను ఆహార సామాగ్రి, ఆక్సిజన్ సిలిండర్ వితరణ, సొంత ఊరిలో అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నారు. కిషోర్ కంచర్ల ఎదుగుదల లోనూ, సేవా కార్యక్రమాలలోను కుటుంబ సభ్యుల సహకారం చాలా వుందని తెలిపారు.












## తెలుగు అసోసియేషన్ ఆఫ్ మలేసియా (TAM) ఆధ్వర్యంలో తైపూసమ్ డ్యాన్స్ ఫెస్టివల్

తెలుగు అసోసియేషన్ ఆఫ్ మలేసియా (TAM)అంతర్జాతీయ తైపూసమ్ డ్యాన్స్ ఫెస్టివల్ 2026 జనవరి 23 న బాటు కేవ్స్ నిర్వహించారు ఈ కార్యక్రమాన్ని శ్రీ భారత్ కళా ఆర్ట్స్ అకాడమీ ఇండియా వారు ఏర్పాటు చేశారు. చిన్నారులు కూచిపూడి నృత్యంతో వీక్షకులను ఎంతో అలరించాయి. టామ్ వైస్ ప్రెసిడెంట్ సీతారాం పెంటకోట, సెక్రటరీ శివ సూర్యనారాయణ కళాకారులకు సర్టిఫికెట్లు అందజేశారు మరియు ఆర్గనైజింగ్ టీం శ్రీమతి రోజా రాణి, సరిత టెమ్ బర్త్ మరియు గురు దుర్గ నటరాజ్ లను సన్మానించారు. సహకరించిన టామ్ సెంట్రల్ వర్కింగ్ కమిటీ, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ ను ఈ సందర్భంగా అభినందించారు. ఈ సందర్భంగా టామ్ ప్రెసిడెంట్ డా. వెంకట్ ప్రతాప్ మరియు టామ్ నాయకత్వంకు ధన్యవాదాలు తెలిపారు.



## భారతీయ ఉపాధ్యాయురాలికి గ్లోబల్ టీచర్ ప్రైజ్ 2025, రూ.9 కోట్ల నగదు పురస్కారం



విద్యను కేవలం తరగతి గోడల మధ్యనే కాదు బడి ముఖం కూడా తెలియని పిల్లలకు కూడా విద్యా ఫలాలు అందించాలని నమ్మి ఆ దిశగా కృషి చేసిన భారతీయ ఉపాధ్యాయురాలు రూబుల్ నాగికి ప్రపంచ స్థాయి గౌరవం దక్కింది. దుబాయ్ లో జరిగిన వరల్డ్ గవర్నమెంట్స్ సమ్మిట్ లో ప్రతిష్టాత్మకమైన గ్లోబల్ టీచర్ ప్రైజ్ 2025 ను దుబాయ్ యువరాజు షేక్ హమ్మదన్ బిన్ మొహమ్మద్ చేతుల మీదుగా పురస్కారం అందుకున్నారు. ఈ పురస్కారం కింద రూబుల్ నాగికి వర్కి ఫౌండేషన్ వన్ మిలియన్ డాలర్ల ( సుమారు రూ.9 కోట్లు ) నగదు బహుమతి అందించింది. దేశ వ్యాప్తంగా వెనుకబడిన వర్గాల పిల్లలకు సుమారు 800 అభ్యాస కేంద్రాలు ఏర్పాటు చేయడం తో పాటు, వివిధ సబ్జెక్టుల చిత్రాలను మురికివాడలలో ఖాళీగా వున్నగోడలపై చిత్రీకరించి తరగతి గదిలా మార్చేశారు .గత రెండు దశాబ్దాలుగా ఈ ఆర్ట్ ని పిల్లల అభ్యాస టూల్ గా వాడి సుమారు 10 లక్షల మంది పిల్లలకు సాధారణ విద్యను అందించేందుకు కృషి చేసింది. 139 దేశాల నుండి 5000 పైగా నామినేషన్లు రాగా రూబుల్ నాగి ఎన్నికయ్యారు. ఈ పురస్కారం ద్వారా వచ్చిన సొమ్మును కూడా విద్యార్థుల వృత్తి శిక్షణ కోసం ఖర్చు చేస్తాను అని రూబుల్ నాగి అంటున్నారు.



## సౌత్ ఆఫ్రికాలో 77వ రిపబ్లిక్ డే వేడుకలు



తెలంగాణ అసోసియేషన్ ఆఫ్ సౌత్ ఆఫ్రికా (తాసా)ఆధ్వర్యంలో 77వ రిపబ్లిక్ డే వేడుకలు ఘనంగా జరిగాయి. ముఖ్య అతిథులుగా సౌత్ ఆఫ్రికా స్పోర్ట్స్ ఆర్ట్స్ మరియు కల్చరల్ మినిస్టర్ గేటన్ మెక్ కెన్జజి హాజరయ్యారు. ఇండియన్ కౌన్సిలేట్ జనరల్ జోహెన్స్ బర్గ్ ఆధ్వర్యంలో కంట్రీ క్లబ్ వుడ్ మెడ్ లో రిపబ్లిక్ డే వేడుకలు నిర్వహించారు.సౌత్ ఆఫ్రికా లో వుంటున్న భారతీయులు ఈ వేడుకలకు హాజరయ్యారు. వేడుకల్లో త్రి వర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు తర్వాత అల్పాహారం అందించారు.

## ప్రముఖ ఆధ్యాత్మిక గురువు దలైలామాకు ప్రతిష్టాత్మక అవార్డు

అత్యంత ప్రతిష్ఠాత్మకంగా భావించే గ్రామీ అవార్డుల ప్రదానోత్సవం ఈసారి అట్టహాసంగా జరిగింది. అమెరికాలోని లాస్ ఏంజెలెస్ నగరం వేదికగా నిర్వహించిన 68వ గ్రామీ అవార్డుల వేడుక ప్రపంచవ్యాప్తంగా సంగీతాభిమానులను ఆకట్టుకుంది. ప్రతి ఏడాది సంగీత రంగంలో విశేష కృషి చేసిన కళాకారులు, గాయకులు, స్వరకర్తలు, సాంకేతిక నిపుణులను సత్కరించే ఈ వేడుక ఈసారి మరింత వైభవంగా జరిగింది. హాలీవుడ్ ప్రముఖులు, అంతర్జాతీయ స్థాయి సంగీత విద్వాంసులు, గాయకులు, నిర్మాతలు ఈ కార్యక్రమంలో పాల్గొని సందడి చేశారు. ఈ వేడుకలో పలు చారిత్రాత్మక విజయాలు నమోదు కావడం విశేషం.



ఈ ఏడాది గ్రామీ అవార్డులలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది ప్రముఖ ఆధ్యాత్మిక గురువు దలైలామాకు లభించిన గౌరవం. బెస్ట్ ఆడియో బుక్, నెరేషన్ అండ్ స్టోరీ టెల్లింగ్ విభాగంలో ఆయనకు గ్రామీ అవార్డు దక్కింది. ఆధ్యాత్మిక సందేశాలు, శాంతి, మానవ విలువలపై ఆయన అందించిన ఆడియో బుక్‌కు ఈ అవార్డు లభించడం విశేషంగా నిలిచింది.

# తానా న్యూజెర్సీ ఆధ్వర్యంలో ఆహార వితరణ కార్యక్రమం - 300 కుటుంబాలకు సహాయం





న్యూజెర్సీ చాప్టర్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమాజ సేవా ఆహార దాన కార్యక్రమం ఘనంగా విజయవంతమైంది. సమాజ సేవ, సామాజిక బాధ్యత పట్ల తానా యొక్క దీర్ఘకాలిక నిబద్ధతకు ఈ కార్యక్రమం మరో ఉదాహరణగా నిలిచింది. ఈ కార్యక్రమం ద్వారా సుమారు 1,800 పౌండ్ల ఆహారం సేకరించి, న్యూజెర్సీ కమ్యూనిటీ ఫుడ్ బ్యాంక్ ద్వారా దాదాపు 300 కుటుంబాలకు అందజేయబడింది. సేకరించిన ఆహారాన్ని ఎడిసన్, న్యూజెర్సీలోని Hands of Hope కేంద్రానికి తరలించి, అక్కడ వాలంటీర్లు కలిసి ఆహార పదార్థాలను వర్గీకరించి, ప్యాకింగ్ చేసి పంపిణీకి సిద్ధం చేశారు. ఈ కార్యక్రమానికి సౌత్ బ్రన్స్విక్‌లోని ఈస్ట్ మీడో ఎస్టేట్స్ తో పాటు ప్రాంతంలోని పలువురు దాతలు ఉదారంగా సహకరించారు.


ఈ కార్యక్రమంలో చిన్నారుల భాగస్వామ్యం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. వంశీ చంద్ర నరేపలుపు, అనిత్ రాంపురం, వర్షా చంద్ర నరేపలుపు ఆహార సేకరణ మరియు ఏర్పాటు పనుల్లో చురుకుగా పాల్గొని, యువతలో సేవాభావాన్ని పెంపొందిం చాలనే తానా లక్ష్యాన్ని ప్రతిబింబించారు. ఈ కార్యక్రమం సజావుగా నిర్వహించడంలో సుధీర్ జి. రాంపురం, సుందర్ బి. గోపీనాథ్, ప్రవీణ్ కల్వకొల్లు, దశరథ తలపనేని వంటి తానా వాలంటీర్లు ఎంతో శ్రమించి తమ సేవలను అందించారు. తానా నాయకత్వ సభ్యులు కూడా ఈ కార్యక్రమానికి తమ మార్గనిర్దేశం, సహకారం అందించారు.

తానా ట్రెజరర్ రాజా కసుకుర్తి, న్యూజెర్సీ రీజినల్ కోఆర్డినేటర్ సుధీర్ చంద్ర నరేపలుపు, ఫౌండేషన్ ట్రెజరర్ శ్రీనివాస్ ఒరుగంటి, ఫౌండేషన్ ట్రస్టీ సతీష్ మేకా, యూత్ కోఆర్డినేటర్ శ్రీనివాస్ చెరుకూరి ఈ కార్యక్రమంలో పాల్గొని తానా సమాజ సేవా సంకల్పాన్ని మరింత బలపరిచారు. ఈ కార్యక్రమానికి తానా అధ్యక్షులు నరేన్ కొడాలి మరియు తానా ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ లవు అభినందనలు తెలియజేస్తూ, న్యూజెర్సీ బృందం చేసిన సేవలను ప్రశంసించారు. అలాగే ఝుఅంం శీట ఒశీజూవ నిర్వాహకులు చార్లీ, రాజ్ మరియు కుష్ కూడా అవసరంలో ఉన్నవారికి సహాయం చేసినందుకు తానా మరియు వాలంటీర్ల కృషిని అభినందించారు.

ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ, ఈ కార్యక్రమం కేవలం ఆహారం అందించడం మాత్రమే కాకుండా, కరుణ, ఐక్యత మరియు సేవాభావంతో సమాజాన్ని ఒకతాటిపైకి తీసుకురావడమే లక్ష్యంగా నిర్వహించామని తెలిపారు. న్యూజెర్సీ కమ్యూనిటీ ఫుడ్ బ్యాంక్‌తో భాగస్వామ్యం ద్వారా ఈ ఆహారం రాష్ట్రవ్యాప్తంగా అత్యవసరంగా అవసరమైన కుటుంబాలకు చేరేలా చేయగలిగామని పేర్కొన్నారు. ఈ విజయవంతమైన ఆహార దాన కార్యక్రమం ద్వారా తానా న్యూజెర్సీ మరోసారి వాలంటీర్ల సేవాభావం, యువత భాగస్వామ్యం మరియు సమాజ సహకారం ఎంత ప్రభావవంతమో నిరూపించింది, సాంస్కృతిక కార్యక్రమాలకు మించిన సామాజిక సేవలలో తానా తన సంప్రదాయాన్ని కొనసాగిస్తోంది.




# యువత కోసం TANA ఆధ్వర్యంలో AI-Powered Python వర్క్‌షాప్ విజయవంతంగా ప్రారంభం

తెలుగు అసోసియేషన్ ఆఫ్ నార్త్ అమెరికా (TANA) మరియు Sapthora సంయుక్తంగా నిర్వహిస్తున్న AI-Powered Python - 8 సెషన్‌ల ఇంటెన్సివ్ వర్క్‌షాప్" విజయవంతంగా ప్రారంభమైంది. యువతకు భవిష్యత్ సాంకేతిక నైపుణ్యాలను అందించాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. వర్చువల్‌గా నిర్వహించిన ఈ కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుండి 500 మంది విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. 10 సంవత్సరాలు పైబడిన విద్యార్థుల కోసం ప్రత్యేకంగా రూపొందించిన ఈ వర్క్‌షాప్, Python ప్రోగ్రామింగ్ మరియు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (AI) పునాది అంశాలను సులభంగా, ప్రాక్టికల్ విధానంలో నేర్పేలా రూపకల్పన చేయబడింది.

కార్యక్రమాన్ని ూచీూ కోశాధికారి మరియు ప్రోగ్రాం కోఆర్డినేటర్ శ్రీ రాజా కాసుకుర్తి గారు ప్రారంభించారు. ఆయన విద్యార్థులు, తల్లిదండ్రులు మరియు కమ్యూనిటీ సభ్యులకు హృదయపూర్వక స్వాగతం పలుకుతూ ఈ కార్యక్రమం ప్రాముఖ్యతను వివరించారు.

ఆయన మాట్లాడుతూ: "ఈ రోజు మనం కేవలం కోడింగ్ క్లాస్‌ను ప్రారంభించడం కాదు భవిష్యత్తుకు తలుపులు తెరుస్తున్నాం. టెక్నాలజీ ప్రతి రంగాన్ని ప్రభావితం చేస్తోంది, మరియు ఈ విప్లవానికి కేంద్రబిందువు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ మరియు ౄవ్ష్త్రశీఅ ప్రోగ్రామింగ్." ఈ వర్క్‌షాప్ ద్వారా విద్యార్థులు ౄవ్ష్త్రశీఅ పునాది అంశాలు నేర్చుకోవడంతో పాటు, AI కాన్సెప్ట్స్‌పై అవగాహన పొందుతూ, తమ స్వంత ప్రాజెక్టులను రూపొందించే ధైర్యాన్ని సంపాదిస్తారని ఆయన తెలిపారు. విద్యార్థులు ప్రశ్నలు అడిగి, ఆసక్తిగా నేర్చుకుంటూ, సృజనాత్మకంగా ముందుకు సాగాలని ప్రోత్సహించారు. ూచీూ అధ్యక్షులు డాక్టర్ నరేన్ కొడాలి గారు మరియు ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ లావు గారు కూడా కార్యక్రమంలో పాల్గొని తమ సందేశాన్ని అందించారు.

# గల్ఫ్‌లో ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి కార్యక్రమాలు



ఎన్ఆర్ఐ టిడిపి గల్ఫ్ కౌన్సిల్ ఆధ్వర్యంలో మహా నటుడు, తెలుగుదేశం పార్టీ స్థాపకుడు నందమూరి తారక రామారావు 30వ వర్ధంతి . సందర్భంగా ఆయనకు ఘనంగా నివాళు లర్పించారు. మహానటుడిగా, ప్రజానాయకుడిగా ఒకే జీవితంలో రెండు చరిత్రలు సృష్టించిన శకపురుషుడు ఎన్టీఆర్ అని ఎన్ఆర్ఐ తెలుగుదేశం గల్ఫ్ కౌన్సిల్ సభ్యులు కొనియాడారు. ప్రజాహిత పాలనకు, సంక్షేమ పథకాలకు ఆద్యుడిగా, తెలుగువారి ఆత్మగౌరవానికి ప్రతీకగా





జాతీయ రాజకీయాలకు సరికొత్త దిశా నిర్దేశం చేసిన ఎన్టీఆర్ 30వ వర్ధంతి సందర్భంగా ఆ మహనీయుని స్మృతికి ఎన్ఆర్ఐ తెలుగుదేశం గల్ఫ్ కౌన్సిల్ సభ్య దేశాలు సౌదీ అరేబియా, బహ్రెయిన్, కువైట్, ఖతార్, ఒమన్, యూఏఈలో పార్టీ కార్యవర్గ సభ్యులు, అభిమానులు, కార్యకర్తలు పాల్గొని ఎన్టీఆర్‌కు ఘన నివాళులు అర్పించారు.

రాజకీయాల్లో మహిళల, బడుగు వర్గాల ప్రాతినిధ్యాన్ని పెంచేందుకు, అట్టడుగు వర్గాలకు సంక్షేమాన్ని అందించేందుకు, మహిళలకు ఆస్తి హక్కు, బీసీలకు రిజర్వేషన్లు, రూ.2కి కిలో బియ్యం వంటి పథకాలతో సమసమాజ స్థాపనకు బాటలు వేసిన ఎన్టీఆర్ ఆశయ సాధనకు మనందరం కృషి చేద్దామని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ప్రజాహిత పాలన, సంక్షేమ పథకాలకు ఆద్యుడుగా తెలుగు వారి ఆత్మ గౌరవానికి ప్రతీకగా జాతీయ రాజకీయాలకు దిశా నిర్దేశం చేసిన ఎన్టీఆర్ 30వ వర్ధంతి సందర్భంగా ఆ మహనీయుని స్మృతికి ఎన్ఆర్ఐ తెలుగుదేశం గల్ఫ్ కౌన్సిల్ సభ్య దేశాలు సౌదీ అరేబియా, బహ్రైన్,కువైట్, ఖతార్, ఓమన్, యూఏఈ లో పార్టీ కార్యవర్గ సభ్యులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని ఎన్టీఆర్‌కి ఘన నివాళి అర్పించారు. రాజకీయాల్లో మహిళలు. బలహీన వర్గాల ప్రాతినిధ్యం పెంచేందుకు, అట్టుడుగు వర్గాల సంక్షేమం అందించేందుకు, మహిళలకు ఆస్తి హక్కు, బి సి రిజర్వేషన్లు రూ. 2 కి కిలో బియ్యం వంటి పథకాలతో సమసమాజం స్థాపనకు ఎన్టీఆర్ కృషిని ఈ సందర్భంగా కొనియాడారు.

# 2026 ఏడాదికి పద్మ పురస్కారాలను ప్రకటించిన కేంద్ర ప్రభుత్వం



గణతంత్ర దినోత్సవం వేళ కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన పద్మ పురస్కారాల్లో తెలుగు రాష్ట్రాల ప్రముఖులు తమదైన ముద్ర వేశారు. 11 మంది తెలుగు ప్రముఖులు పద్మ అవార్డులను కైవసం చేసుకున్నారు. అందులో తెలంగాణ నుంచి ఏడుగురు, ఆంధ్రప్రదేశ్ నుంచి నలుగురు ఉన్నారు.దేశంలో మొత్తం 131 మంది ఈ అత్యున్నత పౌర పురస్కారాలకు ఎంపికయ్యారు. ఇందులో దివంగత బాలీవుడ్ నటుడు ధర్మేంద్ర ,కేరళ మాజీ ముఖ్యమంత్రి అచ్యుతానంద సహా ఐదుగురికి దేశ రెండో అత్యున్నత పురస్కారం పద్మవిభూషణ్ ప్రకటించారు. కేన్సర్ వ్యాధి వైద్య నిపుణులు నోరి దత్తాత్రేయుడు , ప్రఖ్యాత మలయాళ నటుడు మమ్ముట్టి , ప్రముఖ టెన్నిస్ క్రీడాకారుడు విజయ్ అమృత రాజ్ సహా 13 మందిని పద్మభూషణ్ కు ఎంపికచేశారు, తెలుగు సినిమా నటులు రాజేంద్రప్రసాద్, మాగంటి మురళీమోహన్ సహా 113 మందికి పద్మశ్రీ అవార్డులు లభించాయి. 77 వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని కళలు, శాస్త్ర సాంకేతిక, సామాజిక, ప్రజా సంబంధాలు, ఇంజనీరింగ్, పరిశ్రమలు, వాణిజ్య, వైద్యం, సాహిత్యం, క్రీడలు, విద్య, సేవా రంగాలలో విశేష సేవలు అందించిన 131 మందికి ఈ పురస్కారాలను కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. మార్చి, ఏప్రిల్ నెలల్లో రాష్ట్రపతి భవన్ లో నిర్వహించే కార్యక్రమంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పౌర పురస్కారాలను విజేతలకు ప్రదానం చేస్తారు.















# ఉస్తాద్ భగత్ సింగ్ రాక మార్చి 26

పవన్ కల్యాణ్ హీరోగా దర్శకుడు హరీశ్ శంకర్ తెరకెక్కిస్తున్న చిత్రం 'ఉస్తాద్ భగత్‌సింగ్' సినిమా విడుదల తేదీ ఖరారైంది. మార్చి 26న ఈ సినిమాను రిలీజ్ చేయనున్నట్లు చిత్ర బృందం ప్రకటించింది. ఈ సినిమాలో పవన్ కల్యాణ్ పవర్‌ఫుల్ పోలీస్ ఆఫీసర్‌గా నటిస్తున్నారు. శ్రీలీల, రాశీఖన్నా హీరోయిన్లు. ఇప్పటికే షూటింగ్ పూ-ర్తయింది. ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్స్ వర్క్ జరుగుతోంది. పవన్- హరీశ్ కాంబోలో ఇంతకుముందు వచ్చిన 'గబ్బర్‌సింగ్' ఎంత పెద్ద హిట్ అయిందో ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. ఓజీ బ్లాక్ బస్టర్ తర్వాత పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ నుంచి రాబోతున్న ఈ సినిమాపై భారీ అంచనాలు ఉన్నాయి. హరీష్ శంకర్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ సినిమా షూటింగ్ ఇప్పటికే ఆల్మోస్ట్ పూర్తైంది. పవన్ తన పోర్షన్ షూటింగ్ ను ఎప్పుడో పూర్తి చేయగా, మిగిలిన షూటింగ్ ను పూర్తి చేసే పనిలో హరీష్ ఉన్నారు. ఈ మూవీపై ముందు నుంచే భారీ అంచనాలున్నాయి. దానికి కారణం పవన్- హరీష్ కాంబినేషన్ లో గతంలో వచ్చిన గబ్బర్ సింగ్ మూవీ ఇండస్ట్రీ హిట్ గా నిలిచింది. రీసెంట్ గా వచ్చిన దేఖ్‌లేంగే సాలా సాంగ్ చార్ట్‌బస్టర్ గా నిలిచిన సంగతి తెలిసిందే. ఆ సాంగ్ లో పవన్ వేసిన స్టెప్పులు అందరినీ ఆశ్చర్యపరుస్తూ వింటేజ్ పవన్ ను గుర్తుచేశాయి. మోస్ట్ అవెయిటెడ్ మాస్ ఎంటర్టైనర్ గా రూపొందుతున్న ఈ సినిమా గురించి తాజాగా ఓ అప్డేట్ వచ్చింది. అదే ఓటీటీ అప్డేట్. ఉస్తాద్ భగత్ సింగ్ సినిమా ఓటీటీ పార్టనర్ ను ఫిక్స్ చేసుకుంది. ఈ సినిమా ఓటీటీ రైట్స్ ను నెట్‌ఫ్లిక్స్ భారీ రేటుకు సొంతం చేసుకున్నట్టు తెలుస్తోంది. ఉస్తాద్ భగత్ సింగ్ సినిమా థియేటర్లలో రిలీజైన తర్వాత ప్రముఖ ఓటీటీ సంస్థ నెట్‌ఫ్లిక్స్‌లో తెలుగు, తమిళ, హిందీ, కన్నడ, మలయాళ భాషల్లో రిలీజ్ కానున్నట్టు నెట్‌ఫ్లిక్స్ అధికారికంగా ప్రకటించింది. అంటే పాన్ ఇండియా భాషల్లో ఉస్తాద్ భగత్ సింగ్ ను నెట్‌ఫ్లిక్స్ అందుబాటులోకి తీసుకురానుందన్నమాట. ఇక సినిమా విషయానికొస్తే శ్రీలీల, రాశీ ఖన్నా హీరోయిన్లుగా నటిస్తున్న ఈ సినిమాకు దేవీ శ్రీ ప్రసాద్ సంగీతం అందిస్తుండగా మైత్రీ మూవీ మేకర్స్ ఈ సినిమాను నిర్మిస్తున్నారు.

---

# వారణాసిపైనే అందరి దృష్టి

రాజమౌళి సినిమా అంటేనే లోకల్ నుంచి గ్లోబల్ వరకు ఒక రేంజ్ క్రేజ్ ఉంటుంది. ఇప్పుడు సూపర్ స్టార్ మహేష్ బాబుతో చేస్తున్న ఃవారణాసిః మూవీ విషయంలో కూడా జక్కన్న అదే పంథా అనుసరిస్తున్నారు. సినిమా అనౌన్స్ చేసినప్పటి నుండి షూటింగ్ ఎక్కడ జరుగుతోంది? మహేష్ బాబు లుక్ ఎలా ఉండబోతోంది? అనే విషయాలపై సోషల్ మీడియాలో నిత్యం ఏదో ఒక చర్చ జరుగుతూనే ఉంది. ఇండియన్ స్క్రీన్ పై మునుపెన్నడూ చూడని విజువల్స్ చూపించడమే టార్గెట్ గా టీమ్ వర్క్ చేస్తోంది.

వారణాసి విడుదలకు ఇంకా ఏడాది కంటే ఎక్కువ టైమ్ ఉంది. అయినప్పటికీ రాజమౌళి రెగ్యులర్ ప్రమోషన్ అన్నట్లుగా ఇప్పుడే టీమ్ ను హాలీవుడ్ మీడియా ముందుకు దించడం వెనుక పక్కా మైండ్ గేమ్ అని అర్ధమవుతుంది. బాహుబలిని చైనాలో, ఈగను జపాన్‌లో ముందే రుచి చూపించి, తనకంటూ ఒక బ్రాండ్ ఇమేజ్‌ను వరల్డ్ వైడ్ సినిమా లవర్స్‌లో క్రియేట్ చేసుకున్నారు. ఇక ఆర్‌ఆర్‌ఆర్‌లోని 'నాటు నాటు' సాంగ్ ఆస్కార్ గెలవడం ఒక ఎత్తయితే, నెట్‌ఫ్లిక్స్ ద్వారా ఆ సినిమా గ్లోబల్ ఆడియన్స్‌కు విపరీతంగా కనెక్ట్ అవ్వడం మరో ఎత్తు. ఇప్పుడు 'వారణాసి' సినిమా విషయంలో రాజమౌళి స్ట్రాటజీ నెక్స్ట్ లెవల్‌లో ఉంది. గత సినిమాలతో తన టాలెంట్ ఏంటో ప్రపంచానికి పరిచయం చేసిన జక్కన్న, ఇప్పుడు నేరుగా హాలీవుడ్ మీడియా ప్లాట్‌ఫారమ్స్ ద్వారా ప్రమోషన్స్ మొదలుపెట్టారు. సినిమా రిలీజ్ అయ్యాక విదేశీయులు చూడటం కాదు, రిలీజ్ రోజే వరల్డ్ వైడ్ ఆడియన్స్ థియేటర్ల దగ్గర క్యూ కట్టాలనేది అసలు టార్గెట్ అని అర్ధమవుతుంది. అందుకే కొలైడర్ వంటి ఇంటర్నేషనల్ వేదికలపై ఇప్పుడు నుండే బజ్ క్రియేట్ చేస్తున్నారు. ఒక రకంగా చెప్పాలంటే రాజమౌళి ఇప్పుడు హాలీవుడ్ ప్రేక్షకులకు మరింత చేరువయ్యారు. విదేశీయులకు మన ఊరి కథలను వాళ్లకు అర్థమయ్యే టెక్నికల్ స్టాండర్డ్స్‌లో ప్రెజెంట్ చేస్తున్నారు. మరోవైపు ఈ సినిమాలో సినిమాలో టైమ్ ట్రావెల్ ఉంటుందని ఇదివరకే క్లారిటీ ఇచ్చారు. రామాయణ కాలానికి వెళ్లేలా కూడా ఒక ఎపిసోడ్ హైలెట్ కానుంది. ఇక ఈ భారీ ఫాంటసీ అడ్వెంచర్ డ్రామా కోసం ఇప్పటికే హైదరాబాద్ లోని పలు కీలక ప్రాంతాల్లో షూటింగ్ కంప్లీట్ చేశారు. మహేష్ బాబు తన పాత్ర కోసం ఫిజికల్ గా చాలా మేకోవర్ అయ్యారు.



LAKESCAPE


CANDEUR
Build with Honesty

రియల్ ఎస్టేట్ రంగంలో తనకంటూ ఓ ప్రత్యేకస్థానాన్ని సంపాదించుకుని, ప్రముఖ నిర్మాణ సంస్థగా పేరుగాంచిన క్యాండూర్ గ్రూపు బెంగళూరులో తన అద్భుతమైన ప్రాజెక్టులతో అందరినీ ఆకట్టుకుంది. ఇప్పుడు హైదరాబాద్ లో కూడా తన ప్రాజెక్టులతో ఆకట్టుకుంటోంది. గత 15 ఏళ్ళుగా రియల్ ఎస్టేట్ రంగంలో వివిధ ప్రాజెక్టుల నిర్మాణాలతో ఎంతోమంది కస్టమర్లను సంపాదించుకున్న ఈ కంపెనీ ఆధునిక జీవనశైలికి నేడు కేరాఫ్ అడ్రస్ గా కనిపిస్తోంది. నిర్ణీత సమయంలో నిర్మాణాలను పూర్తి చేయడం, ఎక్కడా నిర్మాణంలో రాజీపడకపోవడం ఈ సంస్థకు ప్రధాన బలాలుగా నిలిచింది. దక్షిణాది రాష్ట్రాల్లో ఎత్తయిన కట్టడాలకు కేరాఫ్‌గా ఈ కంపెనీ నిలిచింది. హైదరాబాద్ లోని కొండాపూర్‌లో అద్భుతమైన ప్రాజెక్ట్‌కు కంపెనీ శ్రీకారం చుట్టింది. క్యాండూర్ లేక్ స్కేప్ పేరుతో నిర్మించే ఈ ప్రాజెక్టు హైదరాబాద్‌లోని అత్యంత కీలకమైన ఐటీ కారిడార్లకు అతి సమీపంలో ఉంది. ఒక సరికొత్త లగ్జరీ ప్రపంచాన్ని ఈ ప్రాజెక్టు ద్వారా కంపెనీ ఆవిష్కరిస్తోంది.

హైదరాబాద్‌లోని కొండాపూర్‌లో నిర్మితమవుతున్న ఈ ప్రాజెక్ట్, లగ్జరీ మరియు ప్రకృతి కలయికగా నిలుస్తుంది. క్యాండూర్ లేక్ స్కేప్ నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. ప్రతి రోజూ ఒక కొత్త మైలురాయిని అధిగమిస్తూ, మీ కలల ఇల్లు రూపుదిద్దు కుంటోంది. విలాసవంతమైన జీవనానికి, నమ్మకానికి మారుపేరుగా నిలుస్తున్న ఈ ప్రాజెక్ట్ ద్వారా హైదరాబాద్ రియల్ ఎస్టేట్ రంగంలో సరికొత్త ప్రమాణాలు నెలకొననున్నాయి.



# లగ్జరీ లైఫ్‌కు కేరాఫ్ 'క్యాండూర్ లేక్ స్కేప్'



### అద్భుతమైన కనెక్టివిటీ

గచ్చిబౌలి, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్, హైటెక్ సిటీలకు కేవలం నిమిషాల వ్యవధిలో చేరుకోవచ్చు. ఔటర్ రింగ్ రోడ్ ద్వారా కోకాపేట్, మాదాపూర్, కూకట్‌పల్లి వంటి ప్రాంతాలకు సులభమైన రవాణా సౌకర్యం ఉంది.

### క్యాండూర్ లేక్ స్కేప్ హైలైట్స్ :


అంతర్జాతీయ పాఠశాలలు, ఆసుపత్రులు, షాపింగ్ మాల్స్ మరియు ఎయిర్‌పోర్ట్‌కు ఈ ప్రాజెక్ట్ అత్యంత చేరువలో ఉంది. గచ్చిబౌలి, హైటెక్ సిటీ మరియు తెల్లాపూర్ ప్రాంతాల్లో 3 బెడ్ రూం ఫ్లాట్ల కోసం వెతుకుతున్న వారికి ఇది సరైన ఎంపిక. భారీ క్లబ్‌హౌస్, ప్రాజెక్ట్ విస్తీర్ణంలో 70% పచ్చదనంతో కూడిన ఓపెన్ స్పేస్.


మొత్తం 9.11 ఎకరాల సువిశాల విస్తీర్ణంలో, జిప్లస్ 47 అంతస్తులతో కూడిన 7 భారీ టవర్లు. ప్రతి ఫ్లాట్ 11 అడుగుల ఎత్తు కలిగి ఉండి, విశాలమైన అనుభూతిని ఇస్తుంది.

3 & 3.5 BHK లగ్జరీ అపార్ట్ మెంట్స్, G+11 ఫ్లోర్స్ క్లబ్ హౌస్, Rs. 1.70 crore onwards, ప్రాజెక్ట్ పక్కనే ఉన్న గోపి చెరువు వల్ల ఆహ్లాదకరమైన వ్యూ మరియు స్వచ్ఛమైన గాలి లభిస్తుంది. అత్యాధునిక జిమ్, బాడ్మింటన్ కోర్ట్స్, మినీ థియేటర్, యోగా డెక్, చిల్డ్రన్ ప్లే ఏరియా మరియు పెట్ పార్క్ వంటి మరెన్నో వసతులు ఇందులో కనిపిస్తాయి.

ప్రాజెక్టుకు సంబంధించి మరిన్ని వివరాలకోసం సంప్రదించండి.

**CANDEUR LAKESCAPE,**
Spring Valley, Serilingampalle (M),
Hyderabad. Telangana 500084
www. lakescapebycandeur.com




CRESCENT
Rera No.P02500004515
CANDEUR
Build with Honesty
WHERE WORLD-CLASS LUXURY MEETS
THE WARMTH OF NATURE
50
FLOORS
OF CALM CRAFTED FOR YOU
5 ICONIC
TOWERS
3 BHK
LUXURY HOMES
1824 - 2656
SQ. FT.
EV CHARGING
PROVISION FOR ALL APARTMENTS
1.85 CR*
ONWARDS
HANDOVER STARTING SOON
CLUB CRESCENT
Clubhouse Amenities:
• Table Tennis
• Billiards
• Yoga Room
• Steam & Sauna Room
• Restaurant
• Conference Room
• Gym
• Home Theater
• Barbecue Zone
• Indoor Swimming Pool
• Spa & Saloon
• Work Stations
• Grand Entry
• Aerobic & Dance Room
Scan for Website
Enquire For More:
+91 7997 555 555
Serilingampally, Hyderabad
A rare blend of calm surroundings and city convenience


LAKESCAPE™
RERA NO. P02400005724
CANDEUR
Build with Honesty
Where everyday living feels like a
Quiet Retreat
47 Floors
Towering Community
3 & 3.5 BHK
Luxury Apartments
1,909 - 2,416
Sq. Ft.
₹1.7 Cr*
Onwards
Next to
Chirec International School
T&C Apply*
1,00,000 Sq. Ft. Grand Clubhouse - G+11 Floors
Clubhouse Amenities:
• Kids' Pool
• Spa & Salon
• Yoga & Aerobics Studio
• Indoor Games
• Mini Theatre
• Gym and Sauna
• Mini Banquet Hall
• Pre-Primary School
• Family Restaurant
• Swimming Pool
• Suites and Terrace Garden
• Grocery Store
• Pharmacy
• Doctor's Room
• ATM
Outdoor Fitness Zone
Outdoor Games Arena
Enquire For More:
+91 81110 71116
Kondapur, Hyderabad
A rare blend of calm surroundings and city convenience
Scan for Website